RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 21 ఏప్రిల్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:271

# కాళేశ్వరం కూలిపోవడం కేసీఆర్ అవినీతికి నిదర్శనం: సీఎం

### సీబీఐ విచారణ ఎందుకు జరపలేదు..





జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20 : కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని పేర్కొన్నారు. ఈ రోజు (సోమవారం) మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎన్డీఎస్ఏ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.



మిగతా 2లో

### జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునరుద్ధరణకు భూమి పూజ పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు



జయశంకర్ భూపాలపల్లి బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీతీరం వెంట ఉన్న అన్ని ఆలయాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునరుద్ధరణకు భూమి పూజ నిర్వహించారు.

గోదావరి పుష్కరాల నాటికి శాశ్వత ప్రాతిపదికన దేవాలయాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యం మేరకు 198 కోట్ల రూపాయలతో చేపట్టిన పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంలో కాళేశ్వరం బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ తో పాటు అధికారులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ముందుగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం అందించారు.

# పిల్లి శాపాలకు చస్తామా

### నేను సభ పెడితేనే రెండోవిడత రైతుబంధు ఇస్తారా..?

## కేసీఆర్ ధ్వజం







జగిత్యాల, ఏప్రిల్ 20 తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (KCR) వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. ఈరోజు(సోమవారం) జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్షంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు.

మిగతా 2లో





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ , రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో ఉదయం ముఖ్యమంత్రిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరిన సీఎం చంద్రబాబు

### రోడ్ షోలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... తెలుగు- తమిళ సోదరులు పాలు నీళ్లలా కలిసి ఉంటారు.



అత్యంత సుసంపన్నమైన ఘన చరిత్ర ద్రవిడ సంస్కృతిది.

తెలుగులో ఎన్టీఆర్-తమిళంలో ఎంజీఆర్ చెన్నైకి తాగునీటి కోసం తెలుగు గంగ ప్రాజెక్టు తెచ్చారు.

తిరువళ్లువర్ నుంచి అబ్దుల్ కలామ్ వరకూ ఎందరో మహానుభావులు, ప్రాచీన దేవాలయాలు, పర్యాటక కేంద్రాలు తమిళనాడు సొంతం.

ఆంధ్రప్రదేశ్ అంతా అరుణాచలానికి వస్తోంది. తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించేందుకు తమిళులు వస్తారు.

ఒకప్పుడు ఒక్క రాష్ట్రంగా కలిసి ఉన్న ప్రజలం మనం అంతా.

ద్రవిడ యూనివర్సిటీ ద్వారా అందరినీ కలపాలని ఎన్టీఆర్ ప్రయత్నించారు.



చెన్నైకి నీరు ఇచ్చేందుకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాం.

మోదీ నేతృత్వంలో భారత దేశానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు వచ్చింది.

అభివృద్ధి, సంక్షేమం తెలిసిన వ్యక్తి ప్రధాని మోదీ.

మహిళా రిజర్వేషన్ల బిల్లు పెడితే పార్లమెంటులో దానిని ఈ రెండు పార్టీలు ఓడించాయి.

మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి... ఓట్ల కోసం వచ్చే ఈ రెండు పార్టీల అభ్యర్థులను ఈ విషయం మీద గట్టిగా నిలదీయాలి.

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అదనంగా 50 సీట్లు వస్తాయి... ఏ రాష్ట్రానికీ నష్టం లేదు.

ఇప్పుడున్న సీట్ల ప్రకారమే 50 శాతం అదనంగా సీట్లు వచ్చే పరిస్థితి ఉండేది.

మహిళలకు వచ్చే ప్రాతినిధ్యాన్ని రానీయకుండా కాంగ్రెస్, డీఎంకేలు అడ్డుపడ్డాయి.

జనాభా దామాషా ప్రకారం సీట్లు వస్తే దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలుగుతుంది.

ప్రధాని మోదీ ఓ సంస్కరణ వాది. రాజకీయ లబ్ది కోసం డీఎంకే తప్పుడు ప్రచారం చేస్తోంది.

చెన్నై నగరంలో అభివృద్ధి ఆగిపోయింది. చెన్నై విమానాశ్రయ అభివృద్ధి అక్కడే ఆగిపోయింది.

తమిళనాడులో మౌలికసదుపాయాల కల్పన ఆగిపోయింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు.

మహిళలపై నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయి.

తమిళనాడు అభివృద్ధి కావాలంటే ఎన్డీఏ గెలవాలి. డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి.

2019-24 మధ్య వైసీపీ కారణంగా ఏపీ ధ్వంసమైంది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ పునర్నిర్మాణం చేస్తున్నాం.

నదుల అనుసంధానం అయితే నీటి భద్రత వస్తుంది. గంగా కావేరీ అనుసంధానం కావాలి.

గోదావరి-కృష్ణా నదులను ఏపీలో అనుసంధానించాం. త్వరలో కావేరీ వరకూ నీరు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం.

అభివృద్ధి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు రావాలి. ఎన్డీఏతో అది సాధ్యం.

హిందూ సంస్కృతిని ద్వేషిస్తున్నారు. భారతీయ సంస్కృతిని గౌరవించడం లేదు.



డీఎంకే పోవాలి... తమిళనాడు గెలవాలి... కేంద్ర సహకారంతో తమిళనాడు అభివృద్ధి చెందాలి.

చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్ కు ఎంజీఆర్ పేరు పెట్టింది ఎన్డీఏనే.

చరిత్ర ఉన్నంత వరకూ ఎన్టీఆర్, ఎంజీఆర్ ను ప్రజలు గుర్తు పెట్టుకుంటారు.

తమిళ ప్రజల భవిష్యత్ మార్చేది ఎన్డీఏ కూటమి మాత్రమే. ఎన్డీఏ అభ్యర్థులకు ఓటు వేస్తే తమిళ ప్రజలంతా గెలిచినట్టే.

నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తమిళనాడు ప్రజలందరికీ ధన్యవాదాలు.

ప్రజాబలం

21 ఏప్రిల్ 2026 మంగళవారం

# కాళేశ్వరం కూలిపోవడం కేసీఆర్ అవినీతికి నిదర్శనం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఆ లోపాలపై స్పష్టత వచ్చింది..

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఓ స్పష్టత వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని చెప్పుకొచ్చారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

సేకరించిన శాంపిల్స్ రిజల్ట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి పనిలో ఎన్డీఎస్ఏ అప్రూవల్ తీసుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును.. కాళేశ్వర్ రావు అని అప్పటి గవర్నర్ నరసింహన్‌తో చెప్పించారని ప్రస్తావించారు. కేసీఆర్ అవినీతిని ప్రకృతే గుర్తించి మొదట బయటకు తీసిందని తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాల్లో కాళేశ్వరం విఫలమైందని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు.

సీబీఐ విచారణ ఎందుకు జరపలేదు..

కాళేశ్వరంపై శాసనసభలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తొమ్మిది నెలలైనా కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపిందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రెడ్డి ఆనాడు అనలేదా అని ప్రశ్నించారు.

కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. అంతకుముందు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది..? అని నిలదీశారు. తాము పదే పదే లేఖలు రాసినా ఎందుకు స్పందిచడం లేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరంపై లక్షకోట్లు ఖర్చుచేసి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. దీనిని తాము వదిలేయలేక, దీనిపై ఖర్చు చేయలేక సాంకేతిక నిపుణులతో ఇక్కడికి వచ్చామని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేస్తాం..



కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ నిర్వహించిన సమావేశానికి అధికారులతో, సాంకేతిక నిపుణులతో చర్చించాలని నెల రోజుల ముందే ప్లాన్ చేశామని తెలిపారు. నిజాలు బయటపడతాయని తెలిసి నేడు హడావుడిగా కేసీఆర్ అండ్ కో ఓ మీటింగ్ పెట్టుకుందని.. అయినా మేం అనుమతులు ఇచ్చామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తెలివితో మాట్లాడుతున్నారో, తెలివిలేక మాట్లాడుతున్నారో తెలియట్లేదని ఎద్దేవా చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు అని ఉద్ఘాటించారు. హరీశ్‌రావు నిక్కర్‌తో తిరక్కముందే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని విమర్శించారు. ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంటలు పండించారని ప్రస్తావించారు. కాళేశ్వరంలో దోషులను వదిలేది లేదని హెచ్చరించారు.. దోషులను శిక్షించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కూడా ఊరికే వదలబోమని.. రిపేర్లు చేసి నీరు అందిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణను సస్యశ్యామలం చేస్తాం..

గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975 లో జలగం వెంగళరావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 2009లో రూ.38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారని పేర్కొన్నారు. ప్రాణహిత చేవెళ్లకు రూ.11,700 కోట్లు ఖర్చు చేశారని ప్రస్తావించారు. ప్రాణహిత చేవెళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కెసీఆర్ రీడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారని ఆగ్రహించారు. అంచనాలను రూ.1లక్షా 50 వేల కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డను 2019లో పూర్తిచేశామని ప్రారంభించారని తెలిపారు. ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారని మండిపడ్డారు. 2023లోనే మేడిగడ్డ కుప్పకూలిందని అన్నారు. అన్నిటినీ దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనుకున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1వ తేదీన ఎన్డీఎస్ఏ ప్రాథమిక రిపోర్ట్ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందని ప్రస్తావించారు. ఆ నివేదికను కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎన్డీయే నెక్స్ట్ ఏంటీ...

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు బిల్లులు వీగిపోతాయని ఆరవ తరగతి చదివే విద్యార్థి కూడా చెప్పగలడు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే హాజరయిన సభ్యులలో తప్పనిసరిగా మూడింట రెండువంతుల బలం ఉంటే తప్ప సాధ్యం కాదన్న విషయం నరేంద్ర మోడీకి, ఆయన ప్రభుత్వంలోని పెద్దలందరికీ బాగా తెలుసు. అయినా సరే, కేంద్ర ప్రభుత్వం ఈ మూడు బిల్లులను ప్రతిపాదించేందుకు ఈ సమయాన్ని ఎందుకు ఎంచుకున్నట్టు? ఇందులో ఒకటి చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు. రెండవది నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించినది. మూడవది కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణకు సంబంధించిన బిల్లు. నిజానికి మామూలు పరిస్థితుల్లో ప్రతిపక్షాలు కూడా వీటిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు. ఈ బిల్లు నిజానికి 2023లోనే ఏకగ్రీవంగా పార్లమెంట్ ఆమోదం పొంది ఉన్నది. దానిని ప్రస్తుతం డీలిమిటేషన్‌తో లింక్ చేస్తూ తీసుకురావడాన్ని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ భాషలో చెప్పాలంటే ప్రతిపక్షాలను వాటికి ఆమోదం కానీ అంశంలో ఒప్పించేందుకు ఒక చీరను చుట్టి తీసుకొచ్చారు. పోలిక అభ్యంతరకరంగా ఉండవచ్చు కానీ ఆయన ఉద్దేశం డీలిమిటేషన్ బిల్లును మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకువచ్చారు అని. ఒకవైపు ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరుగుతుండగా, ముఖ్యమైన రెండు రాష్ట్రాలలో (పశ్చిమ బెంగాల్, తమిళనాడు) పోలింగ్ ఇంకా జరగాల్సి ఉండగా ఇంత హడావుడిపడి బిల్లులు ఎందుకు ప్రవేశపెట్టాలనుకున్నట్టు?2029 ఎన్నికలలో మహిళాబిల్లుకు విపక్షాలు అడ్డుకొట్టాయన్న నినాదం తీసుకుని జనంలోకి వెళ్ళే ఆలోచన బిజెపి చేస్తున్నదని. అదే నిజమని ఒకటికి రెండుసార్లు శుక్రవారం సభలోపలా వెలుపలా జరిగిన సంఘటనలు స్పష్టం చేశాయి. సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన వెంటనే భారతీయ జనతా పార్టీ, దాని మిత్రపక్షాల మహిళాసభ్యులంతా ముందే తయారు చేయించి పెట్టుకున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయడం ఒక ఉదాహరణ. అంతేకాదు, అంతకు ముందురోజు రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా దేశంలోని మహిళలంతా తమవైపు చూస్తున్నారనీ, విపక్షాలు మద్దతు ఇవ్వకపోయినా, బిల్లు వీగిపోయినా తనకే లాభం అని చేసిన హెచ్చరికలాంటి వ్యాఖ్యలు అయినా, చివరగా చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు అయినా కచ్చితంగా ఈ సవరణ బిల్లు వీగిపోనున్నదని వారికి ముందే తెలుసునన్న విషయం స్పష్టం చేశాయి. అంతేకాదు, ఇదంతా మోడీ ప్రభుత్వం ఒక రాజకీయ ఎత్తుగడగా చేసిందని అర్థమైంది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి మొత్తం ప్రతిపక్షం ఒక్కటైందన్న విషయం కూడా రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష సభ్యులందరి మాటల్లో స్పష్టంగా అర్థం అయింది. ప్రజాస్వామ్యంలో ఒక్కోసారి ప్రతిపక్షానిది పైచేయి కావడం పెద్ద విశేషమేమీ కాదు. ప్రజాస్వామ్యానికి ఉండే గొప్పతనమే అదని మర్చిపోకూడదు. గెలుపు ఓటముల మాట అలా ఉంచితే ఎన్‌డిఎ ఎందుకు ఇలా చేసింది? ప్రతిపక్షాలు ఎందుకు దీనిని వ్యతిరేకించాయి? లోకసభలో ఓటింగ్ పూర్తయి మహిళా బిల్లు వీగిపోయిందన్న వార్త వెలువడిన క్షణాల్లోనే ఫెమినిస్టుల దగ్గరినుండి సామాన్యుల దాకా చాలామంది 'అయిపోయింది, మహిళలకు మళ్లీ మొండిచెయ్యి చూపించారు' అని సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడ్డారు. ఎన్‌డిఎ ఆశించింది అదే. ఇండియా కూటమితోబాటు మిగిలిన పక్షాలన్నీ దీని మీద మహిళా లోకానికి సంజాయిషీ లేదా వివరణ ఇచ్చుకుంటూ దేశమంతా తిరగాలన్నది ఎన్‌డిఎ పథకం. మహిళా సంఘాలు, ఫెమినిస్టులు మరోసారి నిరాశ చెందడానికి కారణం ఉంది.30 ఏళ్ళుగా వాళ్ళు ఎంత ప్రయత్నించినా మహిళా రిజర్వేషన్ల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. సభలో బిల్లు వీగిపోగానే అధికారపక్ష మహిళాసభ్యుల నిరసనతో మొదలై ఎన్‌డిఎ ఇచ్చిన పిలుపుమేరకు శనివారంనాడు దేశమంతటా 'ప్రతిపక్షాలు మహిళా వ్యతిరేకులు' అంటూ ఎన్‌డిఎ పక్షాలు నిరసన మొదలుపెట్టాయి. 'చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు మేం ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు వాళ్ళని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నాయి' అన్న ప్రచారం పెద్దయెత్తున ఎన్‌డిఎ పక్షాలు మొదలుపెట్టాయి. మీడియాలో అత్యధికులు దీనికి వంతపాడటంలో ఆశ్చర్యమేమీలేదు. కొన్ని తెలుగు పత్రికలు 'నెగ్గని మహిళా కోటా, ఆమెకు మళ్లీ నిరాశే, నారి సారీ' వంటి శీర్షికలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు అడ్డం కొట్టాయన్న అర్థం వచ్చే విధంగా రాసాయి. ఇది విషయాన్ని సరిగా అర్థం చేసుకోకపోవడం అయినా కావచ్చు లేదా ఎన్‌డిఎ ఎజెండాను ముందుకు తీసుకుపోయే క్రమంలో ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి శీర్షికలు పెట్టి ఉండవచ్చు. ప్రముఖ విప్లవకవి శివసాగర్ కవిత ఒకటి గుర్తొస్తున్నది. 'ఆకాశంలో సగం నువ్వు, అనంతకోటి నక్షత్రాల్లో సగం నువ్వు, సగం నేను' అంటాడాయన స్త్రీని ఉద్దేశించి. ఆకాశంలో సగం అయితే అయింది గాని స్త్రీ మన చట్టసభల్లో మాత్రం సగం కాదు. గణాంకాలు పరిశీలించినట్లయితే 18వ లోకసభలో మహిళల ప్రాతినిధ్యం 13.6% అంటే 74 మందే మహిళ ఎంపీలు. పార్లమెంటులో అది 15 శాతానికి మించడం లేదు. 147 కోట్ల జనాభా గలిగిన భారతదేశంలో 48% మహిళలు ఉన్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. అదే నిష్పత్తిలో చట్టసభలలో వారికి ప్రాతినిధ్యం లేదు. 2023లో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన 33 శాతం రిజర్వేషన్లు కాకుండా జనాభా ప్రాతిపదికన వారికి 48 శాతం రిజర్వేషన్ కల్పించి, అది వెంటనే 2029లో జరగబోయే లోకసభ, దానికి ముందు వెనక జరిగే శాసనసభల ఎన్నికల్లో అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత అన్ని రాజకీయపక్షాలది. ఒబిసిలు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల ప్రాతినిధ్యం విషయంలో ప్రతిపక్షాలు తెస్తున్న ప్రతిపాదనల్ని పట్టింపులకు పోకుండా చర్చించి ఆమోదిస్తేనే ప్రభుత్వపక్షం ఈ అంశంలో నిజాయితీగా వ్యవహరిస్తోందని అనుకోవచ్చు. మహిళా రిజర్వేషన్ల శాతం ఒకసారి నిర్ణయిస్తే నియోజకవర్గాల సంఖ్య పెంచినప్పుడల్లా అదే శాతం వారికి వర్తింపజేయవచ్చు. దీనికి ఇబ్బంది ఏమీ ఉండదు. ఇక డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకొని దక్షిణాదిపట్ల కేంద్రం వివక్ష చూపుతున్నదన్న అభిప్రాయం ప్రజల్లో పెరగకుండా చూడాలి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్షాలు రెండూ కేంద్రప్రభుత్వం తెచ్చిన సవరణకు మద్దతుగా నిలిచి మిగిలిన దక్షిణాది రాష్ట్రాల నుండి వేరుపడి విమర్శకు తావిచ్చాయి. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ వార్తాపత్రిక ఇ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ తాజా వార్తలు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది కాబట్టి ఇక లోకసభ స్థానాలు 2026 సెన్సస్ (జనాభా లెక్కల) ప్రకారం జరుగుతాయి. అటువంటప్పుడు ఆంధ్రప్రదేశ్ 5, తెలంగాణ 3, తమిళనాడు 10, కర్ణాటక 2, కేరళ 7, ఒడిశా 4, పశ్చిమ బెంగాల్ 4 సీట్లు ప్రస్తుతం ఉన్నసంఖ్య కంటే తగ్గుతాయని, ఉత్తరప్రదేశ్‌కు, బీహార్‌కు 10, మధ్యప్రదేశ్‌కు 5, రాజస్థాన్‌కు 7 స్థానాలు పెరుగుతాయని బిల్లు వీగిపోయి 24 గంటలైనా గడవకముందే ఎన్‌డిఎ అభిమానులు ప్రచారం మొదలుపెట్టారు. దీనివల్ల బిజెపికే లాభం జరుగుతుందని చంకలు గుద్దుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం అన్నిపక్షాలను సమావేశపరిచి, వారితో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా నియోజకవర్గాల సంఖ్యను పెంచడం కానీ, వాటి పునర్విభజన జరపడం కానీ చేయకపోతే ముందుముందు దేశ సమగ్రతకు నష్టం జరుగుతుందన్న విషయం బాధ్యతగల రాజకీయ పక్షాలన్నీ గుర్తించాలి.

# పిల్లి శాపాలకు చస్తామా

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయి..

గతంలో తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని కొంతమంది తనను హేళన చేశారని గుర్తుచేశారు.

తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టా..

మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఎఫ్ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ జేఏసీ పెట్టి పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో మీరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

వెయ్యి జన్మలెత్తినా తాను చావను..

తాను చావాలి అంటూ ఇప్పుడు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఆగ్రహించారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు.పిల్లి శాపాలకు చస్తామా? అని ఎద్దేవా చేశారు. చావాలంటూ మీరు శాపాలు



పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు. తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు.

నేను సభ పెడితేనే రెండోవిడత రైతుబంధు ఇస్తారా..?

తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని కేసీఆర్ ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు. హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే మీటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి మీటర్లు పెడుతున్నారని.. మీటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు.

# రైతును రాజు చేయడమే లక్ష్యం

### ముస్తాబాద్ మండలం నామాపూర్ లో నీటి పారుదల శాఖ భవనాన్ని ప్రారంభించిన

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ .

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్, ఏప్రిల్ - 20 (ప్రజాబలం ప్రతినిధి)**రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎస్డీఎఫ్ నిధులు రూ. 31లక్షలతో ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్ - 4 కార్యాలయ భవనాన్ని సోమవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని వివరించారు. సాగు అభివృద్ధి పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు వేగంగా పూర్తి చేసేందుకు .. రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు ప్రభుత్వం నీటి పారుదల శాఖకు





భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించామని,అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళు న్నామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

### ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -20 (ప్రజాబలం ప్రతినిధి)**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం, హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని,






తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బీఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. బీఎల్ఓలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఎన్నికల అధికారి రెహమాన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ మహాత్మా బసవేశ్వర జయంతి సంబరాలో పాల్గొన్న గ్రామ పెద్దలు



**వికారాబాద్ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** పట్లూర్ గ్రామంలో మహాత్మ బసవేశ్వర జయంతి సంబరాల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు మహాత్మబసవేశ్వర జయంతి సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించి పూజా కార్యక్రమం అనంతరం పెద్దలందరూ కలిసి సంతోషంగా బసవేశ్వర జయంతి సందర్భంగా సంతోషం వ్యక్తపరిచినట్లు తెలిపారు కార్యక్రమంలోగ్రామ ప్రజలు నాయకులు అధికారులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతి సంబరాలు జరుపుకున్నట్టు తెలిపారు

# ప్రజావాణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల

### ప్రజావాణికి 218 దరఖాస్తుల రాక

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఏప్రిల్ - 20 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజా సమస్యల పరిష్కారాని కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. కాగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 218 దరఖాస్తుల వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.



దరఖాస్తుల వివరాలు

ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట, ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ, ఈ సెక్షన్ సూపరిండెంట్, జీజీ హెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్డీఓ సిరిసిల్లకు 2, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీపీఓ, నీటి పారుదల శాఖకు 3, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్డీసీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు 5, ఆర్డీఓ వేములవాడ 6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు 7, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లికి 11, గృహ నిర్మాణ శాఖకు 31, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 35 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# మర్పల్లి మహాత్మ బసవేశ్వర జయంతి సంబరంలో పాల్గొన్న నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల కేంద్రంలో మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా వారి కి ఘన నివాళులు అర్పించిన మర్పల్లి మండల మాజీ జడ్పిటిసి పి మధుకర్

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, నర్సాపూర్ మాజీ సర్పంచ్ అనిల్ పటేల్, ప్రముఖ వ్యాపారవేత యువ నాయకుడునీలి శ్రీకాంత్ ,వార్డ్ నెంబర్ జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ ,చంద్రశేఖర్,మరియు బసవేశ్వర కమిటీ మెంబర్స్ మరియు గ్రామస్తులు

# చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం ఇస్తే మళ్లీ పూర్వ వైభవం వస్తుంది కే డి దినేష్







సోమవారం రోజున ఉదయం 11 గంటలకు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం చార్మినార్ టిడిపి గడ్డ తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో వారి గోత్రం పునుగునిల్ల గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు కి చిరంజీవి దేవాన్ష్ పేర్లతో అర్చన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు. కే డి దినేష్ మాట్లాడుతూ దొరుకున ఎటువంటి నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ అభివృద్ధి చెందిందంటే టిడిపి వల్లనే అయింది అందువలన రాబోయే సమయంలో తెలంగాణలో కార్యకర్త బలం ఉంది కానీ బాబు దిశా నిర్దేశం ఇస్తే మళ్లీ పూర్వ వైభవం వస్తుందని తెలియచేస్తూ, వారు ఆరోగ్యంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాము. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి, నాయకులకు ప్రజలకు పంచడం జరిగింది. నారా చంద్రబాబు నాయుడు అనే ముందు చూపుతో నడిపించే వ్యక్తి మరియు సుపరి పరిపాలనను అందిస్తున్న ఒక వ్యక్తి కాదు ఒక శక్తి ఆ శక్తి ఆంధ్ర ప్రజలకు రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేస్తారు .మాట నిలబెట్టుకున్న ఘనత నారా చంద్రబాబునాయుడు కి దక్కుతుంది. అదేవిధంగా తెలంగాణలో కూడా దృష్టి పెట్టాలని నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు భరోసా ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ని మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హైదరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నాగు నాగేష్, గోషామహల్ నియోజకవర్గం అడా కమిటీ మెంబర్ కేడి దినేష్, జోగేంద్ర సింగ్, బి వై శ్రీకాంత్, ప్రేమ్ ప్రకాష్ శర్మ, సురేందర్ సింగ్ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇవేమి ఎండలు రా బాబు

విజయవాడ, ఏప్రిల్ 20 వేసవి ఎండలు మండిపోతున్నాయి. సాధారణంకన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక అర్బన్ హీట్ ఐలాండ్ తో నగరాలు నిప్పులు కొలిమిలా మారుతున్నాయి. ఎండలకు తోడుగా కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్ విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాలతో నగరాల్లో రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. పగటిపూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఈ పరిస్థితులు అధిగమించి ప్రజలు సాధారణ జీవనం సాగించడానికి ఏపీ ప్రభుత్వం స్మార్ట్ ఆలోచన చేసింది. ఈ వేసవి ఆరంభం నుంచి రాష్ట్రంలో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలో మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లతో వాతావరణాన్ని చల్లబరిచే ప్రయోగం చేస్తున్నాయి. గత నెల రోజులుగా విజయవాడ, విశాఖపట్నంలో ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులలో మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు దర్శనమిస్తున్నాయి. వీటి ద్వారా నగరాల్లోని బహిరంగ ప్రదేశాలు, బస్టాండ్లు మరియు రద్దీగా ఉండే వీధుల్లో ఉష్ణోగ్రతను తగ్గించడానికి ఈ యంత్రాలను వాడుతున్నారు. ఇవి నీటిని చాలా సూక్ష్మమైన తుంపర్ల రూపంలో గాలిలోకి విడుదల చేస్తాయి. ఈ తుంపర్లు గాలిలోని వేడిని గ్రహించి ఆవిరైపోవడం ద్వారా చుట్టుపక్కల వాతావరణాన్ని తక్షణమే చల్లబరుస్తాయి. దీనివల్ల బాటసారులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎండ వేడి మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు తగ్గుతోందని ప్రభుత్వం చెబుతోంది.మహిమ అద్భుతం ప్రభుత్వం వినూత్నంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ టెక్నాలజీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రధానంగా 'ఆంధ్రా ఓవెన్'గా చెప్పే విజయవాడలో బాటసారులు కొత్త అనుభూతిని పొందుతున్నారని అంటున్నారు. విజయవాడలో వేసవి ఉష్ణోగ్రతలు సుమారు 44 డిగ్రీల సెల్సియస్ గా ఉంటాయి. కొన్నిసార్లు ఇవి మరో నాలుగు లేదా ఐదు డిగ్రీలు పెరుగుతుంటాయని నివేదికలు చెబుతున్నాయి. మే నెలలో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. దీంతో విజయవాడలో ఎండ తీవ్రత తగ్గించడానికి ప్రభుత్వం మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు అందుబాటులోకి తీసుకువచ్చిందని చెబుతున్నారు. మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు వెదజల్లే నీళ్లు రోడ్ల చుట్టుపక్కల వాతావరణాన్ని చల్లబరుస్తున్నాయి. వీటివల్ల రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలు కూడా ఎండిపోకుండా పచ్చదనం పెరుగుతుందని అంటున్నారు. మరోవైపు ఈ ప్రక్రియ వల్ల కాలుష్యం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖపట్నంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ విధానం సత్ఫలితాలను ఇస్తే భవిష్యత్తులో తిరుపతి, రాజమండ్రి వంటి నగరాల్లోనూ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని చెబుతున్నారు. ఇక సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉష్ణోగ్రతలను నిలువరించేందుకు కేంద్రీకృత వ్యవస్థ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

మరో 2 రోజులు ఇంతేనా

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఇవి రాబోయే రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడిమి ఉంటుందన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.ఏపీఎస్‌డీఎంఏ ప్రకారం.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు నుండి మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తోంది. దీని ఫలితంగా మన్యం, అల్లూరి, పోలవరం, ఏలూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. కడప జిల్లాలోని ఒంటిమిట్టలో 45 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 244 మండలాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కూడా కురిశాయి. ఆదివారం పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లోని 27 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు ఉండే అవకాశం ఉంది.విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోని 25 మండలాల్లో కూడా వేడిగాలులు వీచే అవకాశం ఉంది. నమోదైన ఇతర గరిష్ట ఉష్ణోగ్రతలలో కర్నూలు జిల్లాలోని గూడూరులో 44.3 డిగ్రీలు, అనంతపురంలోని తేరన్నపల్లిలో 44.1 డిగ్రీలు, తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెంలో 43.5 డిగ్రీలు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 25 వరకు వడగాలులతో కూడిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలోని అక్కడక్కడా ఉరుములతో కూడిన మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమలోని అక్కడక్కడా వడగాలులు కొనసాగే అవకాశం ఉండగా, కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాంలోని అక్కడక్కడా వేడి, తేమతో కూడిన వాతావరణం నెలకొనే అవకాశం ఉంది.ఈ వాతావరణ పరిస్థితులు ఏప్రిల్ 25 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ బులెటిన్ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడి కొనసాగగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# స్లీపర్ బస్సుల నిషేధం ప్రభుత్వానికి నివేదిక

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రైవేటు స్లీపర్ బస్సులు వరుసగా తీవ్ర ప్రమాదాలకు గురవుతున్న విషయం తెలిసిందే. నేపథ్యంలో ఈ ప్రమాదాల వెనుక గల కారణాలపై విచారణ జరపాలని, ప్రయాణికుల సురక్షిత ప్రయాణానికి అవసరమైన చర్యలపై సిఫార్సులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు.. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సమగ్ర దర్యాప్తు జరిపి, స్లీపర్ బస్సులను దశలవారీగా పూర్తిగా నిషేధించాలని సిఫార్సు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది.రాష్ట్రంలో స్లీపర్ బస్సులపై నిషేధం విధించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ఇప్పటికే రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా పేర్కొన్నారు.నివేదిక ప్రకారం.. వరుస ఘోర ప్రమాదాల నేపథ్యంలో స్లీపర్ బస్సులపై దశలవారీ నిషేధాన్ని విధించాలని ఏఎస్‌సీఐ సిఫార్సు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ఈ నివేదిక, తీవ్రమైన భద్రతాపరమైన ఆందోళనలను ఎత్తి చూపుతోంది. 22 నెలల్లోగా స్లీపర్ బస్సు సర్వీసులను పూర్తిగా తొలగించాలని పిలుపునిచ్చింది.ఈ అధ్యయనం అంతర్జాతీయ పద్ధతులతో పోలికలు చేసింది. చైనా 2012లో స్లీపర్ బస్సులను నిషేధించగా, అనేక ఐరోపా దేశాలు వాటిలో అంతర్లీనంగా ఉన్న భద్రతా ప్రమాదాల కారణంగా 2004లోనే ఇలాంటి నిషేధాలను అమలు చేశాయని పేర్కొంది.ఏఎస్‌సీఐ పరిశోధనలు స్లీపర్ బస్సులలోని కీలకమైన డిజైన్ లోపాలను స్పష్టం చేస్తున్నాయి. వాటిలో కింద, పైన బెర్త్‌లు ఉండటం కూడా సరిగా లేదని స్పష్టం చేసింది. బస్సు బోల్తా పడే ప్రమాదం పెరగడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా ప్రయాణికులను ఖాళీ చేయించడానికి ఇబ్బంది అవుతుంది. స్లీపర్ బస్సులో ఉన్న బెర్త్‌ల మధ్య ఒకరే ఇబ్బందిగా నడవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగితే.. వెంట వెంటనే అందరూ బయటకు రాలేకపోతున్నారు. గందరగోళం నెలకొని మృతుల సంఖ్య మరింత పెరుగుతోంది.కర్నూలు జిల్లా చిన్నటేకూరు నాయకల్లు ఫ్లైఓవర్ సమీపంలో ప్రమాదంపై జరిపిన దర్యాప్తులో తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. ప్రమాదానికి గురైన బస్సును మోటార్ వెహికల్స్ చట్టం కింద అనుమతి లేకుండా, 53 సీట్ల బస్సు నుండి 43 బెర్త్‌ల స్లీపర్‌గా అక్రమంగా మార్చారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలను మూసేశారు. డ్రైవర్ డోర్‌కు శాశ్వతంగా బోల్టు వేశారు. లోపల అగ్ని నిరోధకత లేని పదార్థాలను ఉపయోగించారు. ఆ వాహనంలో ఎల్‌పీజీ సిలిండర్, లిథియం-అయాన్ బ్యాటరీలతో సహా ప్రమాదకరమైన వస్తువులు ఉన్నట్లు కూడా దర్యాప్తు అధికారులు కనుగొన్నారని నివేదిక పేర్కొంది.చట్టవిరుద్ధమైన మార్పులు చేసినప్పటికీ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ జారీ చేయడం, వాహన్ డేటాబేస్‌లోని రిజిస్ట్రేషన్ రికార్డులలో వ్యత్యాసాలు ఉండటం వంటి అమలు వైఫల్యాలను కూడా ఈ నివేదిక బయటపెట్టింది. ఒడిశాలో రిజిస్టర్ అయిన ఆ బస్సు, పర్మిట్ నిబంధనలను దుర్వినియోగం చేస్తూ, సరిగా లేకుండా అంతర్రాష్ట్ర మార్గాల్లో నడుస్తోంది.మరోవైపు రెట్రోఫిట్ వర్క్‌షాప్‌లు సరైన పర్యవేక్షణ లేకుండా పనిచేస్తున్నాయని కూడా నివేదిక పేర్కొంది

నాలుగు దశల ప్రతిపాదనలు

మొదటి దశ ప్రకారం స్లీపర్ బస్సుల తయారీ, మార్పిడిని తక్షణమే నిలిపివేయాలి.

రెండో దశలో ప్రస్తుతం ఉన్న స్లీపర్ బస్సుల స్థానంలో 18-24 నెలల వ్యవధిలో సురక్షితమైన సీటర్ బస్సులను క్రమంగా ప్రవేశపెట్టాలి.

మూడో దశ హై-స్పీడ్ రైలు కారిడార్లు, తక్కువ ఖర్చుతో కూడిన విమానయానంతో సహా ప్రత్యామ్నాయ రవాణా వ్యవస్థలను విస్తరించడంపై దృష్టి పెట్టాలి.

చివరి దశ ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ టెస్టింగ్, అంతర్-రాష్ట్ర సమన్వయం, ఉల్లంఘనలకు రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు భారీ జరిమానాల విధించాలి.

# అరటికి ఏమైంది

రాజమండ్రి, ఏప్రిల్ 20 పశ్చిమ ఆసియాలో ఎగుమతులపై నెలకొన్న ఉద్రిక్తతలు, మధ్యవర్తుల జోక్యం, ఏకకాలంలో పంట కోత, అస్తవ్యస్త వాతావరణ పరిస్థితులు వంటి ప్రపంచ, స్థానిక కారణాలతో అరటి రైతులు నష్టపోతున్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో టన్నుకు రూ. 18,000 నుంచి రూ. 27,000 మధ్య ధరలు పలికినప్పటికీ.. ఎగుమతి డిమాండ్ తగ్గడంతో మార్చి నుంచి ధరలు తీవ్రంగా పడిపోయాయి.ఒక దశలో, ధరలు టన్నుకు రూ. 6,000-రూ. 9,000 కు పడిపోయాయి. తర్వాత ధరలు సుమారు రూ. 10,000 - రూ. 11,000 వరకు స్వల్పంగా కోలుకున్నప్పటికీ రైతులకు పెద్దగా ప్రయోజనం లేకుండా పోతోంది. అరటి సాగులో పులివెందుల ప్రాంతం ఎక్కువ వాటాను కలిగి ఉంది. దాదాపు 25,000 ఎకరాలలో విస్తరించి ఉంది. ఇతర ప్రాంతాలలో 8 నుండి 10 రోజులతో పోలిస్తే.. ఈ ప్రాంతపు అరటిపండ్లు వాటి నాణ్యతకు పెట్టింది పేరు. 12 నుండి 14 రోజుల పాటు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.ఇక్కడ నుంచి సగటున ప్రతిరోజూ 1,000 టన్నులకు పైగా అరటిపండ్లు ఢిల్లీ, కోల్‌కతా, శ్రీనగర్ వంటి నగరాలకు, అలాగే హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు రవాణా అవుతున్నాయి. అరబ్ దేశాలకు కూడా ఎగుమతులు జరుగుతాయి. ప్రతిరోజూ 10 నుండి 16 ట్రక్కుల లోడ్లు వెళ్తాయి. ప్రతి ట్రక్కు 20 నుండి 25 టన్నుల సరుకును తీసుకువెళుతుంది. ఇది ముంబై ఓడరేవులకు చేరడానికి ముందు అనంతపురం జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ మీదుగా వెళుతుంది.ఉత్పత్తి బాగా ఉన్నా.. అధిక రవాణా ఖర్చులు లాభాలను తగ్గిస్తున్నాయి. రైతులు 20 టన్నుల రవాణాకు రూ. 80,000 నుండి రూ. 1.1 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. అంటే కిలోకు రూ. 6-8 చొప్పున ఖర్చవుతోంది. దీనితో పోలిస్తే, మహారాష్ట్ర రైతులకు కిలోకు కేవలం రూ. 2-3 మాత్రమే ఖర్చవుతోంది. మహారాష్ట్ర నుండి ముందుగానే అరటి రావడం కడప ఉత్పత్తులకు డిమాండ్‌ను మరింత బలహీనపరిచింది.కొనుగోలుదారులు లేకపోవడం వల్ల పెద్ద మొత్తంలో పంట అమ్ముడుపోకుండా పొలాల్లోనే కుళ్లిపోతోందని రైతులు అంటున్నారు. ఎకరానికి సాగు ఖర్చులు రూ. 1.5 లక్షలకు చేరుకుంటుండగా, 15-20 టన్నుల దిగుబడిని ఆశిస్తున్న తరుణంలో ప్రస్తుత ధరలతో నష్టాల్లో ఉన్నాయని రైతులు వాపోతున్నారు.ఎగుమతులకు అంతరాయం కలగడం, మహారాష్ట్రలో ఉత్పత్తి పెరగడం అనే రెండు కారణాల వల్ల ధరలు తగ్గాయని అధికారులు చెబుతున్నారు. డిమాండ్ పెరగడంతో ధరలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, రైతులు మాత్రం ఇంకా అనుమానంగానే ఉన్నారు. ధరలను తగ్గించడానికి మధ్యవర్తులు అంతర్జాతీయ అంశాలను సాకుగా చూపుతున్నట్టుగా చెబుతున్నారు.

# రాజ్యసభకు యనమల

కాకినాడ, ఏప్రిల్ 20 టీడీపీలో సీనియర్ లీడర్ గా యనమల రామక్రిష్ణుడు ఉన్నారు. ఆయన 1983 నుంచి గెలుస్తూ వచ్చారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టాక టికెట్ అందుకుని ఎమ్మెల్యేగా తొలిసారి చట్టసభలలో అడుగుపెట్టిన యువ నేతలలో యనమల రామక్రిష్ణుడు ఒకరు. ఆయన ఏకంగా ఆరు సార్లు తుని నుంచి గెలిచారు. రెండు సార్లు ఎమ్మెల్సీగా పన్నెండేళ్ళ పాటు ఉన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా ఆర్థిక మంత్రిత్వ శాఖను చూశారు. ఇక యనమల కోరిక ఒకటే మాత్రం ఇంతటి సుదీర్ఘ రాజకీయ జీవితంలో తీరలేదు అదే రాజ్యసభ సభ్యత్వం. ఆయన ఎంపీగా నెగ్గి పార్లమెంట్ లో తన గళం వినిపించాలని అనుకుంటున్నారు. ఆ కోరిక కూడా 2014 నాటిది. కానీ ఆయన సేవలు రాష్ట్రానికి అవసరం అని చెబుతూ పార్టీ ఎమ్మెల్సీగానే చాన్స్ ఇస్తూ పోయింది.ఇదిలా ఉంటే టీడీపీలో యనమలకు పూర్వపు ప్రాధాన్యత లేదని ఆయన పూర్తిగా రాజకీయాల నుంచి రిటైర్ కావాల్సిందే అన్న ప్రచారం సాగింది. కానీ అవన్నీ ఒట్టి మాటలే అని తేలిపోయింది. యనమలను టీడీపీ పొలిట్ బ్యూరోలో కొనసాగించారు తాజాగా విడుదల చేసిన జాబితా చూస్తే కనుక అందులో అనేక మంది సీనియర్ నేతల పేర్లు లేకుండా పోయాయి. కానీ యనమలకు మాత్రం కీలక స్థానం అలాగే ఉంచేశారు. దాంతో టీడీపీలో యనమల సీనియారిటీకి తగిన గౌరవం దక్కుతోందని ఆయన వర్గం ఆనందంగా ఉంది.ఇక యనమల విషయంలో టీడీపీ అధినాయకత్వం ఎంతో గౌరవ పూర్వకంగా వ్యవహరిస్తూ వస్తోంది. దాంతో యనమలకు పార్టీ పదవులతో పాటుగా రాజ్యసభ సభ్యత్వం కూడా దక్కుతుందా అన్న చర్చ మొదలైంది. ఏపీ నుంచి జూన్ లో ఖాళీ అయ్యే నాలుగు సీట్లలో టీడీపీకి రెండు దక్కుతాయి. అందులో ఒకటి సానా సతీష్ కి ఇస్తారు అన్నది అంతా అనుకుంటున్నదే. అయితే ఆ రెండవ సీటు యనమలకే రిజర్వ్ చేశారా అన్న చర్చ సాగుతోంది.అయితే ఇదే సీటు విషయంలో ఎంతో మంది ఆశావహులు ఎదురుచూస్తున్నారు. కానీ బీసీ సామాజిక వర్గంలో పెద్ద దిక్కుగా బాబుతో సమానంగా సీనియర్ గా ఆయన సమకాలీనుడిగా ఉన్న యనమలకు ఈ సీటు ఇస్తే పార్టీలో ఎవరూ పోటీ పడరని ఆలోచిస్తున్నారు. అంతే కాదు యనమల సేవలను జాతీయ స్థాయిలో కూడా వినియోగించుకోవాలని టీడీపీ చూస్తోంది అని అంటున్నారు.

యనమల పొలిట్ బ్యూరోలో కొనసాగడం వెనక కూడా పార్టీ పెద్దల ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. రేపటి రోజున లోకేష్ పార్టీని లీడ్ చేసినా యనమల వంటి వారు తమ అనుభవంతో తగిన సూచనలు సలహాలు ఇచ్చే విధంగా ఉంటుందనే ఇలా చేశారు అని అంటున్నారు. అదే విధంగా రాజ్యసభలో కూడా సీనియర్ నేతల అవసరం ఉందని అది యనమలతో భర్తీ చేస్తారు అని అంటున్నారు.

మొత్తానికి యనమలకు పొలిట్ బ్యూరో నుంచి నేరుగా ఢిల్లీలో పార్లమెంట్ కి దారులు తెరిచారు అని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో.

# నియోజకవర్గాలు పెరుగుతాయా...

ఒంగోలు, ఏప్రిల్ 20 ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం ఈ సారి అయినా నెరవేరుస్తుందా? 2029 ఎన్నికల నాటికి ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెరుగుదల పై అనుమానాలు కలుగుతున్నాయి. ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు నియోజకవర్గాల సంఖ్య పెంచాల్సి ఉంది. అయితే రాష్ట్ర విభజన జరిగి పదేళ్లకు పైగానే గడిచినా, మూడు ఎన్నికలు ముగిసినా ఇంత వరకూ నియోజకవర్గాలను పెంచలేదు. మరొకవైపు పార్లమెంటులో డీ లిమిటేషన్ బిల్లు వీగిపోవడంతో దీనిపై ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. మూడు పార్టీల కూటమిగా ఉండటం, ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో నియోజకవర్గాల సంఖ్య పెరిగితే తాము పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి టిక్కెట్లు కేటాయించే వీలుంటుంది. ఏపీలో శాసనసభ స్థానాలు 225కి, తెలంగాణలో 134కి పెరగాల్సి ఉంది. అయితే తాజాగా డీ లిమిటేషన్ బిల్లు వీగిపోవడంతో ఏపీ, తెలంగాణలోనూ సీట్ల సంఖ్య 2029 ఎన్నికల నాటికి పెరుగుతాయా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణాలు కూడా లేకపోలేదు.ఎందుకంటే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. దేశం మొత్తంలో నియోజకవర్గాల సంఖ్య పెంచితే ఓకే. కానీ ఏపీ, తెలంగాణలలో మాత్రమే పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా ఆలోచిస్తుందన్న టాక్ ఏపీ రాజకీయ నేతలను భయపెడుతుంది. జనగణన పూర్తయిన తర్వాత నియోజకవర్గాల సంఖ్య పెరుగుతాయన్న ఆశ ఉన్నప్పటికీ తెలంగాణలో నియోజకవర్గాలు పెంచితే కాంగ్రెస్ ప్రయోజనం పొందుతుందని భావించి మళ్లీ వాయిదా పడుతుందేమోనన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కానీ దేశంలో జరిగే డీ లిమిటేషన్ కు, ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పెంపునకు సంబంధం లేదని ఎవరికి వారే సర్ది చెప్పుకుంటున్నా ఏదో తెలియని భయం మాత్రం ఏపీ నేతలను వెంటాడుతుంది.

# మరో రెండు కొత్త రైల్వే లైన్లు

విశాఖపట్టణం, ఏప్రిల్ 20, ఏపీకి కేంద్రం మరో తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో కొత్త మరో రెండు రైల్వే లైన్లు ఏర్పాటు చేయనుంది. రాజమండ్రి – విశాఖపట్నం మార్గంలో నిడదవోలు – దువ్వాడ మధ్య రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.9889 కోట్లతో 198 కోట్ల మేరకు రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో అనుసంధానం పెరగటంతో పాటుగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని ట్వీట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఏపీకి కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. రాజమండ్రి-విశాఖపట్నం మధ్యన రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజమండ్రి – విశాఖపట్నం మధ్య రూ.9,889 కోట్లతో 198 కిలోమీటర్ల మేరకు మరో రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ శనివారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిడదవోలు-దువ్వాడ రైల్వే స్టేషన్లను కలుపుతూ రైల్వే లైన్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాల మీదుగా ఈ రైల్వే ప్రాజెక్టు రానుంది.మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో పలు పోర్టులకు కూడా అనుసంధానం పెరగనుంది. కాకినాడ, మచిలీపట్నం, గంగవరం, విశాఖపట్నం పోర్టులకు అనుసంధానం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. చెన్నై- హౌడా సెక్షన్‌లో ఈ రైల్వే ప్రాజెక్టు చేపడుతున్నారు. రద్దీ కారణంగా ఈ మార్గంలో ఆలస్యం జరుగుతోందని భావించిన కేంద్ర ప్రభుత్వం.. రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నది మీద మూడు బైపాస్‌లు, 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జి, 2.67కి.మీ వయాడక్ట్ నిర్మించనున్నారు.మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. " ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ.. రాజమండ్రి (నిడదవోలు) ? విశాఖపట్నం (దువ్వాడ) మూడు, నాలుగో లైన్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అంటూ ట్వీట్ చేశారు.గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల రైలు వంతెనతో కూడిన ఈ ప్రాజెక్టు ద్వారా.. రద్దీని గణనీయంగా తగ్గుతుందని, ప్రయాణ సమయాన్ని మెరుగుపరుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో అనుసంధానాన్ని మెరుగుపడుతుందని, ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. సరుకు రవాణాను పెంచటంతో పాటుగా పారిశ్రామిక వృద్ధికి, ఓడరేవుల ఆధారిత అభివృద్ధికి తోడ్పడుతుందని.. అన్నవరం, అంతర్వేది , ద్రాక్షారామం వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లే భక్తులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా మరో ముందడుగుగా అభివర్ణిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# తిరువూరు, సత్యవేడు... రిజర్వుడు నియోజకవర్గాల్లో అంత....

తిరుపతి ఏప్రిల్ 20 తెలుగుదేశం పార్టీ షెడ్యూల్ కులాల నియోజకవర్గాల నేతల్లో అసంతృప్తి నెలకొంది. అనేక నియోజకవర్గాల్లో నేతలు టీడీపీలో తాము లాభం పొందలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. తిరువూరుతో పాటు తాజాగా సత్యవేడు నియోజకవర్గం నేతలు కూడా బాహాటంగా బయటపడటం ఒకింత పార్టీకి ఇబ్బందికరంగా మారింది. నేతలను కట్టడి చేయాల్సిన నాయకత్వం అక్కడ మరొకరిని ఇన్ ఛార్జిగా పెట్టి ప్రోత్సహిస్తుండటం, వారే నియోజకవర్గంపై పెత్తనం చేస్తుండటంతో నేతలు తిరగబడుతున్నారు.తిరువూరు నియోజకవర్గంలో ఏదైతే జరిగిందో సత్యవేడులోనూ అదే జరిగింది. తిరువూరులో కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అక్కడ పెత్తనమంతా ఎంపీ కేశినేని చిన్నిదంటూ ఆయనే నేరుగా ఆరోపణలు చేశారు. మద్యం, ఇసుక వంటి దందాలను సాగిస్తున్నారని అన్నారు. తాను టిక్కెట్ కోసం యాభై కోట్లు ఇచ్చానని కొలికిపూడి గతంలో ఆరోపించారు. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో ఆదిమూలం కుమారుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమకు వంద కోట్లు ఇస్తే నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని ప్రకటించారు.నిజంగా మొన్నటి ఎన్నికల్లో వంద కోట్ల రూపాయలు ఆదిమూలం ఖర్చు చేశారా? ఎన్నికల కోసమే ఖర్చు పెట్టారా? మరెవరికైనా నిధులు ఇచ్చారా? అని సోషల్ మీడియాలో ట్రోల్ అవుతుంది. ఒక్క సత్యవేడు నియోజవర్గం ఆదిమూలం వంద కోట్లు ఖర్చు పెట్టారంటే మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో తాము అప్పులు తెచ్చి మరీ ఈ వంద కోట్లు ఖర్చు పెట్టామని, ఇప్పుడు తమను పక్కన పెట్టి ఇన్ ఛార్జి ఇసుక, మద్యం దందాలను నిర్వహిస్తున్నారని, తమ పరిస్థితి ఏంటన్న ఆయన ప్రశ్నకు సమాధానం మాత్రం దొరకడం లేదు. మొత్తం మీద సత్యవేడు నియోజకవర్గంలో వంద కోట్లు వ్యయం చేశారన్న ఆదిమూలం కుమారుడు వ్యాఖ్యలు పార్టీని కుదిపేస్తున్నాయి.

# వ్యక్తిపై హత్యాయత్నం



అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సులేమాన్ నగర్ లో హత్యాయత్నం జరిగింది. ఫర్నిచర్ షాప్ లో పనిచేస్తున్న రెహాన్ అనే వ్యక్తిని పడుకున్న సమయంలో మరో వ్యక్తి హాత్యాయత్నానికి ప్రయత్నించాడు. కత్తితో దాడి చేస్తున్న దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడ్డ రెహనీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు..

# అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ యూనిట్ సీజ్



హైదరాబాద్ హైదరాబాద్ కమిషనరేట్ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో విశ్వసనీయ సమాచార మేరకు పహాడి షరీఫ్ పోలీసులు వినాయక కిరాణా జనరల్ స్టోర్ లో అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్ లో నుంచి చిన్న సిలిండర్లలో రీఫిల్ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి షాప్ నిర్వాకుడు ఏపూరి రాజశేఖర్ 55 ను మరియు ఒక గ్యాస్ సిలిండర్, మూడు చిన్న సిలిండర్లు మరియు వేయింగ్ మిషన్ను సీజ్ చేసిన పోలీసులు, షాప్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డబ్బున్నవారి మైనర్ బాలికలే టార్గెట్



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఇంస్టాగ్రామ్ చీటర్ అరెస్ట్ అయ్యాడు. ఈ మూఠా ఇంస్టాగ్రామ్ లో డబ్బున్న మైనర్ అమ్మాయిలని ట్రాప్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విదేశాల్లో ఉంటున్న తల్లిదండ్రుల వారి పిల్లలే ట్రాప్ చేస్తోంది. ప్రముఖ స్కూల్లలో చదువుకుంటున్న విద్యార్థులని టార్గెట్గా ట్రాప్ చేస్తారు. ఇంస్టాగ్రామ్ లో ప్రముఖ పబ్బులలో తిరిగినట్లు పోస్టులు పెడుతుంది. పారిశ్రామికవేత్త పిల్లలని ట్రాప్ చేసి డబ్బులు గుంజుతుంది. మైనర్ ఆడపిల్లలను ట్రాప్ చేసి వీడియోలు ఫోటోలు తీస్తుంది. వీడియో ఫోటోలు అడ్డం పెట్టుకొని లక్షల రూపాయలు వసూలు చేస్తుంది. ముఠాలోని కీలక సభ్యుని షీ టీమ్స్ అరెస్టు చేసింది.ప్రముఖ పారిశ్రామికవేత్త కూతుర్ని ట్రాప్ చేసి లక్షలు వసూలు చేసింది ముఠా. పారిశ్రామికవేత్త ఇంట్లో పని చేసే పని వాళ్ళని సైతం ట్రాప్ చేసింది. పని వాళ్ళ ద్వారా మైనర్ అమ్మాయి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంది. ప్రముఖ స్కూల్లో చదువుకుంటున్న అమ్మాయిని ట్రాప్ చేసి డబ్బులు కొట్టేసింది. ముఠా నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్ కేరాఫ్ అర్జున్,ని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## అర్ధరాత్రి రైలులో దారిదోపిడి

బాపట్ల ఆదివారం అర్ధరాత్రి బెంగుళూరు-నరసాపురం (07154) స్పెషల్ ఎక్స్ప్రెస్ రైలులో.. 4 కోచ్లలో దోపిడీ దొంగలు హల్ చల్ చేసారు. ప్రయాణికులను కత్తులతో బెదిరించి బంగారం ఎత్తుకెళ్లారు. ప్రధానంగా ూ7, ూ11, ూ12, ూ13 కోచ్లలో ప్రయాణికుల నుంచి సుమారు 11 తులాలు బంగారం ఎత్తుకెళ్లారు. అప్పికట్లలో రైలును ఆపి సుమారు పది మంది దుండగులు దిగి పారిపోయారు. రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సత్తెనపల్లిలో నర్సు ఆత్మహత్య

సత్తెనపల్లి సత్తెనపల్లిలోని వావిలాల నగర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి నర్సు బలవన్మరణానికి పాల్పడ్డారు. గోవర్ధిని (40) ఆదివారం అర్ధరాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికంగా ఓ ఆర్ఎంపి ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆమె మృతి కాలనీలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఆస్పత్రిలో గొడవ జరిగిందని, డాక్టర్ కొట్టారని ఆమె కొడుకు ఆరోపిస్తున్నారు.

## మైదుకూరు లాడ్జీలలో పోలీసులు తనిఖీలు



కడప మైదుకూరు పట్టణం లోని లాడ్జిలలో పోలీసులు తెల్లవారుజామున తనిఖీలు చేసారు. మైదుకూరు పట్టణంలోని వివిధ లాడ్జిలపై సోమవారం తెల్లవారుజామున పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని యజమానులు, సిబ్బందికి సూచించారు. ఆధార్ కార్డు, వ్యక్తుల చిరునామాలు తప్పక నమోదు చేయాలని సూచించారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే తీవ్రపరిణామాలు ఉంటాయని ఎస్ ఐ రమణ హేచ్చరించారు .

# వివాదంలో లెన్స్ కార్ట్

ముంబై, ఏప్రిల్ 20, భారత్‌లో ప్రతి చోట కనిపించే ఐవేర్ రిటైలర్ సంస్థ లెన్స్‌కార్ట్ వివాదాల సుడిలో చిక్కుకుంది. ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులకు ఇచ్చిన డ్రెస్ కోడ్ రూల్స్ ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. దీనికి సంబంధించిన స్క్రీన్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఫైర్ అవుతున్నారు. సంస్థ వ్యవస్థాపకుడు పీయూష్ బన్సాల్‌ను టార్గెట్ చేస్తూ ప్రశ్నిస్తున్నారు. మత పరమైన విషయాల పట్ల వివక్ష చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదం ప్రధానంగా ఎక్స్ వేదికగా వెలుగులోకి వచ్చింది. ప్రముఖ సోషల్ మీడియా వినియోగదారు షెఫాలీ వైద్య, లెన్స్ కార్ట్ అంతర్గత స్టైల్ గైడ్ అని పేర్కొంటూ ఒక ఫోటో షేర్ చేశారు. అందులో 11వ పేజీలో ఉన్న రూల్స్ ప్రకారం కంపెనీ ఉద్యోగులు హిజాబ్ ధరించడానికి అనుమతి ఇచ్చారు. కానీ బొట్టు, తిలకం, కంకణం పెట్టుకునేందుకు మాత్రం అనుమతి లేదని తెలిపారు. దీనిపై ఆంక్షలు పెట్టడం కనిపించింది. హిందూ మెజారిటీ ఉన్న దేశంలో మెజార్టీ ఉద్యోగులు, వినియోగదారులు హిందువులే అయినప్పటికీ, పీయూష్ బన్సాల్ తన ఉద్యోగులకు హిజాబ్ పర్వాలేదు, కానీ బొట్టు, తిలకం పెట్టుకోకూడదని చెబుతున్నారు” అని షెఫాలీ వైద్య చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఈ వైరల్ పోస్టపై స్పందిస్తూ చాలా మంది వినియోగదారులు లెన్స్ కార్ట్ తీరును తప్పుపట్టారు. మతపరమైన చిహ్నాల విషయంలో ఒకే సంస్థలో రెండు రకాల రూల్స్ ఉండటం డబుల్ స్టాండర్డ్స్ అని విమర్శిస్తున్నారు. హిందూ ఉద్యోగులకు కుంకమ, బొట్టు పెట్టుకునే హక్కు నిరాకరిస్తూ హిజాబ్‌ను అనుతించడం ఏంటని ఇది వివక్ష కాదా అని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు వినియోగదారులు ఈ నిబంధనలు అన్యాయమైనవని అభివర్ణించారు. కొంతమంది లెన్స్‌కార్ట్ ఉత్పత్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఇంత వివాదం తర్వాత కూడా పాలసీ ఏమైనా మార్చా అని మరికొందరు నిలదీస్తున్నారు. ఇలాంటి విపక్షాపూరితమైన నిబంధనలు అసలు ఎందుకు ఉన్నాయో కంపెనీ సమాధానం చెప్పాలి అని మరికొందరు కృశ్చన్ చేస్తున్నారు. వివాదం ముదురుతున్న వేళ లెన్స్‌కార్ట్ వ్యవస్థాపకుడు పీయూష్ బన్సాల్ రంగంలోకి దిగారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ, వైరల్ అవుతున్న డాక్యుమెంట్ ఇప్పుడు తమ సంస్థలో ఉన్న రూల్స్‌ది కాదని చెప్పారు. తప్పుదారి పట్టించేలా ఉందన్నారు. తమ కంపెనీలో బొట్టు , తిలకకంపై ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. ఎప్పటికప్పుడు కంపెనీరూల్స్ మారుతుంటాయని వివరించారు. ఈ గందరగోళం వల్ల కలిగిన అలజడికి ఆయన క్షమాపణలు చెప్పారు. ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుంటామన్నారు.

# ఢిల్లీలో రూ. 5కే అటల్ క్యాంటిన్లలో భోజనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20, ఢిల్లీలో పేదల కడుపు నింపేందుకు బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అటల్ క్యాంటీన్లను ప్రారంభించాలని నిర్ణయించుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసంలో అధికారికంగా ప్రకటించారు. అటల్ క్యాంటీన్లు ఢిల్లీలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా కార్మికులు, రోజువారీ కూలీలు, నిరుపేదలకు నివాసులకు రూ. 5కి పోషకాహారం అందించే ఉద్దేశంతో ప్రారంభిస్తున్నారు. సబ్సిడీ ఆహార క్యాంటీన్లు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ జన్మ శతజయంతి సందర్భంగా ఆయన పేరిట ప్రారంభిస్తారు. ఈ పథకం తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు, కర్ణాటకలోని ఇందిరా క్యాంటీన్లు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్న క్యాంటీన్ల తరహాలో ఉంటాయి. 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఈ క్యాంటీన్ల స్థాపన కోసం రూ. 100 కోట్లు కేటాయించారు. మొదటి దశలో ఢిల్లీలోని స్లమ్ క్లస్టర్లు, నిర్మాణ స్థలాల సమీపంలో 100 అటల్ క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాంటీన్లు ప్రధానంగా స్లమ్ నివాసులు, రోజువారీ కూలీలు, విద్యార్థుల వంటి ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి సరసమైన ఆహారాన్ని అందించే చోట ఏర్పాటు చేస్తారు. ఒక్కో భోజనం ధర కేవలం రూ. 5గా నిర్ణయించారు. క్యాంటీన్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు, కర్ణాటకలోని ఇందిరా క్యాంటీన్లు, ఏపీలో అన్న క్యాంటీన్లు తరహాలో నిర్వహిస్తారు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు ఒక్క ఇడ్లీ రూ. 1, కర్డ్ రైస్ రూ. 3, సాంబార్ రైస్ రూ. 5 వంటి ధరలతో అత్యంత ప్రజాదరణ పొందాయి. ఈ క్యాంటీన్లలో స్వయం సహాయక బృందాల మహిళలు ఆహారాన్ని వండి, వడ్డిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్న క్యాంటీన్లు రూ. 5కు రోజుకు మూడు పూటలా భోజనం, యు కర్ణాటకలో ఇందిరా క్యాంటీన్లు రూ. 5కు అల్పాహారం, రూ. 10కు భోజనం కూడా ఇదే తరహాలో విజయవంతంగా నడుస్తున్నాయి. హర్యానాలో అటల్ కిసాన్ మజ్దూర్ క్యాంటీన్లు కూడా రూ. 10కు ఆహారాన్ని అందిస్తున్నాయి ఈ క్యాంటీన్లు ప్రధానంగా నిరుపేదలు , రోజువారీ కూలీలు, నిర్మాణ కార్మికులు, ఆర్థికంగా ఇబ్బంది పడే విద్యార్థుల ఆకలి తీరుస్తున్నాయి. అటల్ క్యాంటీన్లతో పాటు, రేఖా గుప్తా స్లమ్ నివాసులకు పక్కా ఇళ్లు, గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు, యమునా నది శుద్ధీకరణ, ఢిల్లీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రణాళికలను ప్రకటించారు.

# టార్గెట్ సౌత్... కమలం వ్యూహాత్మకం...

బెంగళూరు, ఏప్రిల్ 20, దక్షిణాది రాష్ట్రాల విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా దృష్టి పెట్టింది. ఇకనుంచి అంత సులువుగా విడిచిపెట్టకూడదని భావిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి పార్లమెంటులో ఎదురైన పరిణామంతో తీవ్ర షాక్ లో ఉంది కేంద్రం. అయితే దీనిని ఒక గుణపాఠంగా తీసుకుంది. అందుకే దక్షిణాది రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకించడం వల్లే పార్లమెంటులో ఈ బిల్లు పాస్ కాలేదని భావిస్తోంది. అందుకే దక్షిణాదిలో ఉన్న ఐదు రాష్ట్రాల్లో ఈసారి సత్తా చాటాలని చూస్తోంది. ముఖ్యంగా తెలంగాణ, తమిళనాడు, కేరళలో ఎలాగైనా పాగా వేయాలని చూస్తోంది. అవకాశం ఉంటే సొంతంగా.. లేకుంటే మిత్రుల పరంగా ముందుకు వెళ్లాలని భావిస్తోంది. 2029 ఎన్నికలను కసిగానే కొట్టాలని చూస్తోంది.తెలంగాణపై ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ. ఇప్పటికే దానికి సంబంధించిన ఆచరణ సైతం ప్రారంభించింది. 2029 ఎన్నికల్లో తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో కనీసం 12 కు పైగా సాధించాలని చూస్తోంది. అవసరం అనుకుంటే భారత రాష్ట్ర సమితిలో ఉన్న కీలక నాయకులందరినీ బిజెపిలోకి రప్పించాలని చూస్తోంది. నిన్ననే ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో అధికారంలోకి రావడమే కాదు.. మెజారిటీ ఎంపీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా ఆలోచన చేస్తోంది. అందుకు ఏ చిన్న అవకాశాన్ని జారవిడిచుకునే పరిస్థితిలో లేదు భారతీయ జనతా పార్టీ.తమిళనాడులో సైతం బలమైన సీట్లపై గురి పెట్టింది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 27 సీట్లలో మాత్రమే పొత్తులో భాగంగా పోటీ చేస్తుంది. గత సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో 12 శాతం ఓట్లను కైవసం చేసుకుంది బిజెపి. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి ద్వారా ముందుకు వెళ్తోంది. పెరిగే సీట్లు, ఓట్లను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రణాళిక రచించనుంది 2029 సార్వత్రిక ఎన్నికలకు. తద్వారా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించి వీలైనంతవరకు ఎంపీ సీట్లను పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ.కర్ణాటకలో ఈసారి స్వీప్ చేయాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ. దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి నేరుగా అధికారంలోకి వచ్చింది ఆ రాష్ట్రంలోనే. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బిజెపి సత్తా చాటింది. అయితే 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించేందుకు గట్టిగానే పావులు కదుపుతోంది బిజెపి.కేరళలో సైతం వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి బలమైన రాజకీయ పక్షంగా నిలవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను దించింది. సీట్ల కంటే ఓట్ల శాతాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ఇప్పటికే ఆ రాష్ట్ర రాజధాని కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటింది బిజెపి. అలా వచ్చే ఎన్నికల నాటికి కేరళలో బలమైన నియోజకవర్గాలను టార్గెట్ చేసి అవకాశం ఉంది. ఒకవైపు లెఫ్ట్ కూటమి.. మరోవైపు కాంగ్రెస్ కూటమి కొట్లాటలో తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోంది బిజెపిఏపీలో అయితే మూడు పార్టీల తో ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో 25 పార్లమెంట్ స్థానాలకు 21 సీట్లను కూటమి కైవసం చేసుకుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం 25 కు 25 పార్లమెంట్ సీట్లే టార్గెట్ గా పావులు కదుపుతోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ నుంచి పది పార్లమెంటు సీట్లను పొత్తులో భాగంగా కోరుకుంటుంది బిజెపి. తద్వారా దక్షిణాది రాష్ట్రాల నుంచి దాదాపు 100కు పైగా పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంటే.. ఉత్తరాది నుంచి మరో 250 స్థానాలను సాధిస్తే సునాయాసంగా కేంద్రంలో అధికారంలోకి రావచ్చని అంచనా ఉంది. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు బిగించడం ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. మరి అందులో ఎంత సక్సెస్ అవుతుందో చూడాలి.

## అపార్ట్ మెంట్ లో అగ్ని ప్రమాదం ఇద్దరికి తీవ్ర అస్వస్థత

హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని టిఎన్జీవో కాలనీలోని ఒక అపార్ట్మెంట్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దట్టమైన పొగ అలుముకోవడంతో ఊపిరి అడక అపార్ట్మెంట్ వాసులు ఇబ్బంది పడ్డారు. అపార్ట్మెంట్ లో ఉంటున్న ఇద్దరికీ తీవ్ర అస్వస్థత కలిగింది. అపార్ట్మెంట్స్ లో పై అంతస్తులో చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. బిల్డింగ్ సెల్లార్ లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఘటనలో అపార్ట్మెంట్ లోని 15 ద్విచక్ర వాహనాలు దగ్ధం అయయాయి. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మంటలను అదుపు చేసారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## విద్య అన్నింటి కంటే శక్తివంతమైనది

పత్తికొండ విద్య అన్నింటి కంటే శక్తి వంతమైనది, గొప్పది, చాలా ముఖ్యమైనది.ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయులను మరువొద్దు. తల్లిదండ్రుల వద్ద కన్నా విద్యార్థులు ఉపాధ్యాయుల వద్దే ఎకువ సమయం గడుపుతున్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయ వృత్తిపై ఆధారపడింది” అని దక్షిణ భారతదేశ ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డ్ ను తీసుకున్న ఉ.వినుత ూఉ,ఓఖఖ మెయిన్ స్కూల్, హోసూరు, సాంఘిక సంక్షేమ శాఖ వార్డెన్ రమేష్ పేర్కొన్నారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని యశోద గార్డెన్ ప్రాంగణంలో ఎంఈఓ 2 గాజుల రమేష్ అధ్యక్షతన ఎంఈఓ రాజా రామ్మోహన్ కు పదవీ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో రాజా రామ్మోహన్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓ 1 రాజా రామ్మోహన్ దంపతులకు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు.

## భార్య పై కోపంతో భర్త ఆత్మహత్య

కడపపాలు పొంగాయని భార్యపై కోపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కడప తాలూకా ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. తాలూకా ఎస్సై మహమ్మద్ రఫి వివరాల మేరకు.. కడప బాలాజీనగర్కు చెందిన వెంకటసుబ్బయ్య (53), అనురాధ దంపతులు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. వెంకటసుబ్బయ్య గతంలో గల్ఫ్ ఉండేవారు. ఇటీవల కడపకు వచ్చి దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రతి రోజు భార్యాభర్తలు చిన్న చిన్న విషయాలకు గొడవ పడుతుండేవారు. ఈనేపథ్యంలో ఆదివారం భార్య స్టవ్పై పాలు పెట్టడంతో అవి పొంగాయి. దీంతో భర్త నీకు ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం లేదంటూ కోపంతో తలను గోడకేసి కొట్టుకునే క్రమంలో చిన్నగాయమైంది. దీంతో భయపడి భార్య బయటికి వచ్చి కూర్చుంది. ఈ సమయంలో భర్త ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకున్నారు. ఆమె కొద్ది సేపటికి ఇంట్లోకి వెళ్లి చూడగా భర్త ఫ్యాన్కు వేలాడుతుండడంతో కేకలు వేశారు. చుట్టుపక్కల వారు వచ్చి వెంకటసుబ్బయ్యను ఉరి నుంచి కిందికి దించిన కొద్ది సేపటికే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శ్రీ మహాత్మా బసవేశ్వరుడు గారి జయంతి వేడుకలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 20 ములుగు**శ్రీ మహాత్మా బసవేశ్వరుడు గారి జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డాక్టర్ కే కొమరయ్య మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థను వర్ణ వ్యవస్థను లింగ వివక్షతను సమూలంగా నిర్మూలించిన అభ్యుదయ వాది లింగాయత్ ధర్మం స్థాపకుడు విశ్వగురువు మహాత్మ బసవేశ్వరుడని కొనియాడారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీరశైవజంగులు లింగాయత్ కులస్తులు అన్ని సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మరియు ఎం రమణ భాస్కర్ బాలకృష్ణ సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది బీసీ హెల్పర్ శాఖ ఉద్యోగులు ఏం మొగిలి సరిత మానస రేణుక తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందన

## సంక్షేమ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ ఎస్సీ హాస్టల్స్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 20:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా



సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీ జి. వినోద్ కుమార్ గారు ఈ రోజు ఈసీఐఎల్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ మరియు కాప్రా కాలేజ్ బాయ్స్ హాస్టల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్స్‌లో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యత, పారిశుధ్యం, త్రాగునీటి సౌకర్యం, విద్యా వాతావరణం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని, సమయానికి ఆహారం అందించాలని, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుపై మరింత దృష్టి పెట్టి, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.హాస్టల్ రికార్డులు, హాజరు నమోదులు, స్టాక్ రిజిస్టర్లు కూడా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి కలెక్టర్ మన చౌదరి



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 20:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టరు (103) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ -20** వేములవాడ పట్టణంలోని పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణంలో చేపట్టిన అభివృద్ధిలో భాగంగా పనులను వేగవంతంగా కొనసాగాలని సోమవారం రోజున మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న బ్లాకులను సందర్శించి అక్కడ విద్యుత్ , త్రాగునీరు డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రభుత్వ విప్ ప్రత్యేకమైన చొరవతో నిరంతర పర్యవేక్షణలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించడమే తమ ధ్యేయమని , నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అధికారులు సిమెంటు ఇసుక మిశ్రమం నుంచి ఫినిషింగ్ వరకు ప్రతి దశలోను నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మేనేజర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి బసవేశ్వరుడు

## సమీకృత కలెక్టరేట్‌లో బసవేశ్వర జయంతి: ఘన నివాళులు అర్పించిన కలెక్టర్ మను చౌదరి,అధికారులు

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 20 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉతర్వులను అనుసరించి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కల్లెక్టర్, ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, మేడ్చల్-మల్కాజిగిరిజిల్లా ఆద్వర్యంలో సోమవారం శ్రీమహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించనైనది.




ఈకార్యక్రమంలో మిక్కిలినేని మనుచౌదరి , జిల్లాకలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీమహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమములో డి. విజయేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ (రెవిన్యూ), శ్రీమతి ఆర్.ఎస్. చంద్రావతి, జిల్లారెవెన్యూఅధికారి, టి. ఝాన్సీరాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, సాంబశివరావు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వినోద్ కుమార్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, ఇతర జిల్లా అధికారులు ఈకార్యక్రమములో పాల్గొని శ్రీమహాత్మా బసవేశ్వర సేవలను కొనియాడి ఘనంగా నివాళులు అర్పించారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన.







**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**ఈ పర్యటనలో విశ్వగురు, మహాత్మ బసవేశ్వర 893,వ జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో, జోగిపేట చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు, మహాత్మ బసవేశ్వరుడు, గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు, కవి, రాజనీతిజ్ఞుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు, వారి బోధనలు, ఆశయాలు ఆచరణీయమన్నారు. “పనే ప్రత్యక్ష దైవం” (వర్క్ ఇస్ వర్షిప్ ) అని వారు బోధించారన్నారు. ప్రతి వ్యక్తి తన కష్టార్జితంతో జీవించాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని వారు చాటి చెప్పారని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు,ఈకార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, లింగాయత్ సమాజం జోగిపేట ముఖ్య నాయకులు, సామాజికవేత్తలు, పాల్గొన్నారు.

# వికారాబాద్ మహాత్మ బసవేశ్వర జయంతి సంబరాల్లో పాల్గొన్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మహాత్మ శ్రీ బసవేశ్వర 893 వ జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ మున్సిపల్ పరిధి ఎన్నెపల్లి లోని బసవ భవన్ లో విగ్రహానికి పూలమాలలు వేసి, జయంతోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వీరశైవ సమాజ ప్రతినిధులు..ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ



మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులకు నా శుభాకాంక్షలు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడు. కులం లేదు, మతం లేదు, అందరం సమానమే అని నినదించిన వ్యక్తి బసవేశ్వరుడు. మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవు, ఉప కులాలు లేవు అని చాటాడు. బసవేశ్వరుడి ఆధ్వర్యంలో ఆనాడే కులాంతర వివాహాలు జరిగాయి. కులాల పేరుతో విడిపోకుండా అందరు కలిసి జీవించే విదంగా హైందవ మతాన్ని సంస్కరించారు బసవేశ్వరుడు. కుల రహిత సమాజం కోసం శతాబ్దాల క్రితమే కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీ బసవేశ్వర మహారాజ్ బసవేశ్వరుని బోధనలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను సమాన దృష్టితో చూస్తుంది. బసవేశ్వర మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి పరిపాలన సాగుతున్నది. కుల, మతాలకు అతీతంగా అందరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.మనమందరం బసవేశ్వర మహారాజ్ గారి బోధనలను ఆదర్శంగా తీసుకోని అందరూ వాటిని నిజ జీవితంలో ఆచరించాలి. అప్పుడే సమాజంలో అందరూ సుఖ, సంతోషాలతో ఆనందంగా జీవిస్తారు. బసవ భవనం పూర్తికి నావంతు సహకారాన్ని అందిస్తాను.

# "మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది, 'ఉద్దేశపూర్వక ఆలస్యం' అని ఆరోపించింది"




హైదరాబాద్, ఏప్రిల్ 20: హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా సోమవారం మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్‌పై బీజేపీ "తప్పుడు ప్రచారం" చేస్తోందని ఆరోపించారు. మహిళల సాధికారత కోసం కాంగ్రెస్ ఎప్పటినుంచో మద్దతు ఇస్తూ కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు.

గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో బహదూర్‌పురా రాజేష్ కుమార్ పులిపాటి, చంద్రాయణగుట్ట బి. నాగేష్, చార్మినార్ మహమ్మద్ ముజీబుల్లా షరీఫ్, మలక్‌పేట్ షేక్ అక్బర్, యాకుత్‌పురా కె. రవి రాజ్ వంటి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 సెప్టెంబర్‌లో కాంగ్రెస్ మరియు మిత్రపక్షాల మద్దతుతో ఆమోదించబడిందని, అయితే జనగణన మరియు డిలిమిటేషన్ షరతులతో అనుసంధానం చేసి బీజేపీ ఉద్దేశపూర్వకంగా అమలు ఆలస్యం చేసిందని ఆరోపించారు.

కేంద్రానికి నిజమైన ఉద్దేశం ఉంటే, 2024 సాధారణ ఎన్నికల ముందు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేవారని ఖాలిద్ సైఫుల్లా తెలిపారు. ప్రస్తుతం డిలిమిటేషన్ ప్రక్రియను మహిళా రిజర్వేషన్ చర్యగా చూపించే ప్రయత్నం జరుగుతోందని, ఇది ప్రజలను తప్పుదారి పట్టించే చర్య అని ఆయన పేర్కొన్నారు.

డిలిమిటేషన్ విషయంలో కూడా హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ భారత రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. జనాభా వ్యత్యాసాలను ప్రస్తావిస్తూ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు ప్రభావాన్ని కోల్పోయి, ఉత్తర రాష్ట్రాలకు అసమాన లాభం కలుగుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ స్థిరమైన వైఖరిని పునరుద్ఘాటిస్తూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ ఎల్లప్పుడూ మద్దతు ఇచ్చిందని సైఫుల్లా తెలిపారు. మహిళా రిజర్వేషన్ కేవలం విధాన అంశం కాకుండా సమానత్వం, న్యాయం మరియు సాధికారతకు సంబంధించినదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ప్రస్తావిస్తూ, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్, అలాగే అనేక మంది మహిళా ముఖ్యమంత్రులు, గవర్నర్లు, మేయర్లు కాంగ్రెస్ నుంచే వచ్చారని ఆయన తెలిపారు. అన్నీ బిసెంట్, సరోజిని నాయుడు, నెల్లీ సెంగుప్తా వంటి నాయకులు కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారని పేర్కొంటూ, బీజేపీ తమ పార్టీలో అలాంటి స్థాయిలో పనిచేసిన ఒక మహిళను చూపగలదా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ నేతలు ఇంకా పేర్కొన్నది ఏమిటంటే, స్థానిక సంస్థల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణల ద్వారా ప్రవేశపెట్టినది కాంగ్రెస్ ప్రభుత్వం అని, అలాగే ప్రసూతి ప్రయోజనాలు, గృహ హింస, ఉద్యోగ ప్రదేశ భద్రతకు సంబంధించిన చట్టాలను కూడా తీసుకువచ్చిందని తెలిపారు.

బీజేపీ రికార్డుపై విమర్శలు చేస్తూ, మహిళలపై జరిగే నేరాల విషయంలో న్యాయం అందించడంలో బీజేపీ విఫలమైందని వారు ఆరోపించారు. కాంగ్రెస్‌ను నిందించకుండా, న్యాయం అందించడంపై దృష్టి పెట్టాలని వారు సూచించారు. కాంగ్రెస్ నాయకులు మహిళా సాధికారతకు తమ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్‌తో అనుసంధానం చేయకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాల న్యాయమైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఖాలిద్ సైఫుల్లా మాట్లాడుతూ, మహిళల హక్కుల కోసం కాంగ్రెస్ ఎప్పటికీ పోరాడుతుందని, ఈ విషయంలో గందరగోళం సృష్టించడం కాకుండా కేంద్రం నిజాయితీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పి ఎసి ఎస్ వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ఆత్మ చైర్మన్ కర్ల అరుణ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 20** ఏటూరునాగారం మండలం, శివపూర్ గ్రామపంచాయతీ గోగుపెల్లి లో పిఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం బిమధ్యవర్తులను నమ్మి రైతులు మోసపోవద్దు, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగించుకోగలరు.

రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కూడా కొనుగోలు చేస్తామని చెప్పారు

బిఈ కార్యక్రమంలో సర్పంచ్ జబ్బ సరోజ,ఉప సర్పంచ్ వంగపండ్ల సరిత రవి యాదవ్, వార్డు సభ్యులు గోగుపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సుంకరి సుధాకర్ రెడ్డి ఆత్మ డైరెక్టర్ దుబ్బాక రాకేష్ రెడ్డి,కాగ్రెస్ పార్టీ నాయకులు జెబ్బ రాము ఈసం లక్ష్మణ్,కత్తుల రాజు కల్తీ యాదగిరి, గోగుపల్లి హమాలీ సంగం రైతులు పాల్గొన్నారు

## ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి మండల ప్రజల సమస్యల దరఖాస్తులు స్వీకరణ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 20 ఏటూరీరు నాగారం** లి బిప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు, దరఖాస్తులు నేరుగా స్వీకరించి పరిష్కరించనున్న మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క మంగళవారం రోజున ఉదయం 10:00 గంటల సమయానికి మంగపేట మండల కేంద్రంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రజల సమస్యలు,దరఖాస్తులు నేరుగా స్వీకరించి పరిష్కరించనున్న మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క .కావున ఏటూరునాగారం మండలంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోగలరని కోరుతూ. రైతులు మండల ప్రజలుతమ తమ సమస్యలు మంత్రిగారి దృష్టి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవలసిందిగా కోరుతూ ఏటూరు నాగారం మాజీ మండల అధ్యక్షులు చిటమట రఘు బాబు మండల ప్రజలకు తెలియజేశారు

# వట్‌పల్లి మండలంలో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం మంత్రి దామోదర్ రాజనరసింహ ఆశీస్సులతో



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** వట్‌పల్లి మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరొక కీలక అడుగు పడింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, ఆశీస్సులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలోనిర్వహించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం ద్వారా రవాణా సౌలభ్యం మెరుగుపడటంతో పాటు, గ్రామ అభివృద్ధికి కొత్త దిశలో ముందడుగు పడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలిపారు. మంత్రి దామోదర్ రాజనరసింహ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్పల్లి మహాత్మ బసవేశ్వర జయంతి సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి లో మహాత్మా బసవేశ్వర జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని వీర శైవ లింగ సమాజ్, ప్రెసిడెంట్ బోడోల్ల విజయ్ కుమార్ తెలిపారు, మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు పూజా కార్యక్రమంలో పెద్దలు ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంగా పాల్గొని పూజా కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు మహాత్మా బసవేశ్వర కర్ణాటకలోని ఇంగలేశ్వర బాగేవాడి అగ్రహారంలో 1134 సంవత్సరంలో వైశాఖ శుద్ధ తదియ రోజున మండేనా మదిరాజు మాతాంబిక శైవ బ్రాహ్మణ దంపతులకు బసవేశ్వరుడు జన్మించాడు చిన్నప్పటినుండి శివునిపై అపారమైన భక్తి పేరట తంతులు ఆచారాలు ఆయనకు నచ్చేవి కావు కానీ గుండాల సంగమేశ్వర కొలువైన సంగమేశ్వర ఆలయాన్ని చేరుకున్నాడు ఇష్ట లింగ దిశా నిర్దేశం చేశాడు శివుని ఆనతి ప్రకారం బసవేశ్వరుడు



కళ్యాణపురం చేరుకొని అప్పట్లో కర్ణాటకలో పాలిస్తున్న బెజ్జాల రాజు దగ్గర చిన్న ఉద్యోగంలో చేరి తన ప్రతిభ నడవడి మెచ్చి అధికారి అయ్యాడు తర్వాత ప్రధానమంత్రి కూడా అయ్యాడు తర్వాత మహామంత్రి కూడా అయ్యాడు వీర శైవ వ్యాప్తికి ఎంతో పాటుపడి న వ్యక్తి బసవేశ్వరుడు అని తెలిపారు ఉపదేశాలు వచనల ద్వారా సంఘసంస్కారణకు ఎనలేని కృషి చేశాడు శివుడి పై శాశ్వతమైన సత్యము బోధించి ప్రతి మనిషి శరీరం దేవాలయమే అని చెప్పాడు స్త్రీ పురుషులు వేదం లేకుండా అందరూ మనుషులే అందరూ సమానమే అని తెలిపినటువంటి గొప్ప మహనీయుడు బసవేశ్వరుడు అని తెలిపారు ఈ కార్యక్రమంలోపెద్దలు సర్పంచ్ మధుగురామేశ్వర్ , మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రావుప్,ఉప సర్పంచ్ ప్రభు,వార్డు మెంబర్లు అధికారులు ప్రజాప్రతినిధులు వీరేశలింగ సమాజం కార్యవర్గం అధ్యక్షులు బోడోల విజయకుమార్ ఉపాధ్యక్షులు మడపాటి సంగమేశ్వర్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మన్నెపల్లి సిద్ధిరామప్ప కోశాధికారి వీర్ శెట్టి, వినోద్ స్వామి. చంద్రన్న, కార్తీక్, నాగభూషణం, గ్రామ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు అధికారులు జన్మదిన సంబరాల పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు

# మనం ఇప్పుడు అనుభవిస్తుంది సాధారణ వేడి వాతావరణం కాదు ఇది ఎల్ నినో అనే ప్రమాదం యొక్క రాక



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అసలు ఈ ఎల్ నినో అంటే ఏమిటి, సరళంగా చెప్పాలంటే, పసిఫిక్ మహాసముద్రంలోని, నీరు చాలా వేడిగా మారుతుంది, ఇది ప్రపంచవ్యాప్తంగా, గాలి ప్రవాహాన్ని మారుస్తుంది, మే నెలలో మనకు వర్షాలు కురిపించాల్సిన, నైరుతి రుతుపవనాలు, ఈసారి ఆలస్యం కావచ్చు, లేదా తక్కువగా రావచ్చు, అంటే వర్షాలు కురవాల్సినప్పుడు, తీవ్రమైన వేడి మాత్రమే ఉంటుంది, ఈ పరిస్థితి చాలా ప్రమాదకరం, వడదెబ్బ కారణంగా ఆరోగ్యవంతులు కూడా మరణించవచ్చు, అందువల్ల మన ప్రాణాలను కాపాడుకోవడానికి, మనం వెంటనే ఈ క్రింది వాటిని తప్పక చేయాలి, మీకు దాహం వేసే వరకు వేచి ఉండకండి, అది ప్రమాదకరం, దాహం అనేది అప్పటికే శరీరం నిర్జలీకరణానికి గురయింది అనడానికి ఒక సంకేతం, మీరు ప్రతి గంటకు నీరు తాగాలి, పిల్లలు మరియు వృద్ధులు తప్పకుండా నీరు తాగేలా చూసుకోవాలి, ఎల్లప్పుడూ మీ దగ్గర ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి, అత్యంత ప్రమాదకరమైన సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ సమయంలో సూర్య రశ్మి నేరుగా శరీరంపై పడుతుంది, వీలైనంతవరకు ఇంట్లోనే ఉండండి, పాఠశాలలో క్రీడా కార్యక్రమాలు ఉన్నాయేమో, జాగ్రత్తగా ఆలోచించండి, ఏ పతాకం కన్నా మీ పిల్లల ప్రాణం విలువైనది, నల్లని దుస్తులు ధరించడం మానుకోండి, అవి వేడిని ఎక్కువగా గ్రహిస్తాయి, తెలుపు లేదా గులాబీ రంగు వంటి, లేత రంగు, కాటన్ దుస్తులు ధరించండి, "వడదెబ్బ లక్షణాలు " తీవ్రమైన తలనొప్పి, స్పృహ కోల్పోవడం, వాంతులు, చెమట పట్టకుండా చర్మం పొడిబారడం, మీకు ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లి, శరీరాన్ని తడి గుడ్డతో తుడిచి, వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లండి, జంతువులను మరిచిపోవద్దు, మీ ఇంట్లోని కుక్కలు,పిల్లులకే, కాకుండా వీరిలోని జంతువులు కూడా సహాయం చేయండి, ఇంటి ముందు లేదా గోడ దగ్గర నీటిని ఉంచండి, నీడ ఉండేలా చూసుకోండి, ఈ సమాచారం చదివిన తర్వాత మౌనంగా ఉండకండి, దీనిని మీ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకోండి, రాబోయే ఎల్ నినో పరిస్థితిని, ఎదుర్కొనడానికి మనమంతా సిద్ధంగా ఉండాలి, గుర్తుంచుకోండి మనం సిద్ధంగా ఉంటేనే ఈ ప్రమాదం నుండి తప్పించుకోగలం, మరొకరి ప్రాణాన్ని కాపాడడానికి, ఈ సమాచారాన్ని పంచుకోండి.

# 60 శాతం సబ్సిడీతో సోలార్ ప్లాంట్

నిజామాబాద్, ఏప్రిల్ 20, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. వీటిల్లో ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం ఒకటి. దీని కింద 60 శాతం సబ్సిడీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చు. 25 ఏళ్ల పాటు ఆదాయం సమకూర్చుకునేందుకు పీఎం కుసుమ్ పథకం అర్హతలు, అప్లికేషన్ ప్రాసెస్ ఇలా ఉంది. రైతులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు తమ బంజరు భూములు లేదా సాగుకు పనికిరాని భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చు. పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 60 శాతం సబ్సిడీని అందిస్తాయి. మిగిలిన మొత్తంలో 30 శాతం బ్యాంకుల నుంచి రుణంగా పొందవచ్చు. రైతులు 10 శాతం వాటా పెట్టుబడిగా పెట్టాలి. ఒక మెగావాట్ కెపాసిటీ సోలార్ ప్లాంట్ నుంచి రోజుకు 4,500 యూనిట్ల కరెంట్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ ను డిస్కమ్ లు యూనిట్‌కు రూ. 3.13 చొప్పున కొనుగోలు చేస్తాయి. అంటే రోజుకు రూ.14 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. ఈ విధంగా 25 ఏళ్ల పాటు విద్యుత్ కొనుగోలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిమెంట్ చేసుకుంటాయి.

పీఎం కుసుమ్ పథకం అర్హులు

రైతులు, రైతు సహకార సంఘాలు, డ్వాక్రా సంఘాలు, సహకార సంఘాలు, నీటి వినియోగదారుల సంఘాలు, గ్రామ పంచాయతీ ఈ పథకానికి అర్హులు.

కేటగిరీ ం: బీడు భూముల్లో చిన్న సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం (రైతులు/సహకార సంఘాలు)

కేటగిరీ ః: సోలార్ పంప్ సెట్లు ఏర్పాటుకు (కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 60% రాయితీ)

కేటగిరీ అ: రైతులు అదనపు విద్యుత్‌ను డిస్కామ్‌లకు తిరిగి అమ్ముకోవచ్చు. గ్రిడ్‌కు అనుసంధానించిన వ్యవసాయ పంపులను సౌరశక్తితో నడిచేలా చేయడం.

దరఖాస్తు విధానం

పీఎం కుసుమ్ స్కీమ్ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ాబివజూ1: పీఎం కుసుమ్ వెబ్ సైట్ ష్ట్రబిబిజూబ://జూఎనిబీబబీఎ.ఎనితీవ.ణనీల.తిని/ లో లోన్ అప్లికేషన్ ఫామ్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

ాబివజూ2: స్క్రీన్‌పై కనిపించే రిజిస్ట్రేషన్ ఫామ్ లో లబ్దిదారులు అవసరమైన వివరాలను నమోదు చేయాలి.

ాబివజూ3: డిక్లరేషన్ బాక్స్‌ను టిక్ చేసి, చివరిగా సబ్మిట్ పై క్లిక్ చేయండి.

ాబివజూ4: సోలార్ అగ్రికల్చరల్ పంప్‌సెట్ సబ్సిడీ స్కీమ్ లేదా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కోసం లాగిన్ పై క్లిక్ చేయండి.

ాబివజూ5: ఆన్‌లైన్ అప్లికేషన్ లో సమాచారంతో పాటు అవసరమైన డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాలి.

పీఎం కుసుమ్ కు అవసరమయ్యే డాక్యుమెంట్స్

ఆధార్ కార్డ్
ల్యాండ్ డాక్యుమెంట్
బ్యాంక్ పాస్‌బుక్
డిక్లరేషన్ ఫామ్
మొబైల్ నంబర్
పాస్‌పోర్ట్ సైజు ఫొటో

# ఉపాధి నిచ్చే కోర్సులను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు

ఉపాధినిచ్చే కోర్సులను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చునని ఏ కే ఎస్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఇన్చార్జ్ భవన్ రెడ్డి సూచించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ యూనివర్సిటీ అందిస్తున్న కోర్సుల బ్రోచర్ ను యూనివర్సిటీ ప్రతినిధులు అశోక్ కుమార్ మిశ్రా, అవినాష్ మిత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120 ఎకరాల సువిశాల స్థలంలో నెలకొల్పిన యూనివర్సిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ, ఇంజనీరింగ్ సిమెంట్ టెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, మెకానికల్ సివిల్ ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. కోర్సు పూర్తయిన తక్షణమే ఉపాధి పొందే కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు తమ అమీర్పేటలోని తమ కార్యాలయం, యూనివర్సిటీ వెబ్సైట్లో సంప్రదించాలని సూచించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ 2026-27 లయనిస్టిక్ సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని (కమీటిని) ఏకగ్రీవము గా ఎన్నుకున్నారు.







డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ నాయికోటి రామప్ప గృహము నందు క్లబ్ అధ్యక్షులు పి. రామక్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈరోజు సమావేశములో ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పి. రాములుగౌడ్ మరియు యస్. విజయెందర్ రెడ్డి, డి. హన్మంత్ గౌడ్, అనంత్ రావ్ కులకర్ణి ,యం .వెంకటేశం మరియు
సభ్యులెల్లరు ఈ సంవత్సరం క్లబ్ నిర్వహించిన కార్యక్రమాల గురించి చర్చించి నూతన సంవత్సరానికి నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

2026-27)నూతన కార్యవర్గం

1) అధ్యక్షులు --లయన్ శంకరి విజయెందర్ రెడ్డి
2) కార్యదర్శి --Ln. పిల్లిగుండ్ల రాములుగౌడ్
3) కోశాధికారి --Ln. అనంత్ రావ్ కులకర్ణి
4) మొదటి ఉపాధ్యక్షులు --Ln గుండు అనంతయ్య
5)యల్. సి. ఐ. యఫ్. చైర్మన్ --Ln. పర్యాద రామక్రిష్ణా రెడ్డి
6)సభ్యత్వ కమిటీ చైర్మన్ --Ln. చేపూరి రజనీకాంత్
7)సేవా కమిటీ చైర్మన్ --Ln. రుద్రారం కిరణ్ గౌడ్
8)మార్కెటింగ్ కమీటి చైర్మన్ --Ln. నాయి కోటి రామప్ప
9)క్లబ్ అడ్మినిస్టేటర్ --Ln. రఘుపతి ప్రభాకర్ రెడ్డి
10) క్లబ్ డైరెక్టర్స్
 1) ln. డి.హన్మంత్ గౌడ్
 2) ln. యం. సునీల్ కుమార్
 3)ln. జార్జ్ మ్యాథ్యూ
 4)ln. ఎం. రాంగోపాల్
 5) ln. డా. జి. శ్రీహరి

నూతనముగా ఎన్నికైన విజయెందర్ రెడ్డి, రాములుగౌడ్, మరియు అనంత్ రావ్ గారలు మాట్లాడుతూ
అందరమూ కలిసి సేవ చేస్తాము
అన్న నినాదముతో సమాజానికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి
(విద్యా, వైద్యా, పర్యావరణ పరిరక్షణ మరియు డ్రగ్స్, మత్తుపదార్థాల పట్ల యువత బారిన పడకుండా )
సామజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.
డిస్ట్రిక్ట్ 320 డి పరిధిలో క్లబ్ మంచి గుర్తింపు తెస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమములో లయన్ సభ్యులు జి. మాణిక్ రావ్, యస్. వెంకటేశ్వర్ రావ్, డి.రాంచందర్, యం. శ్రీనివాస్ రెడ్డి, ఏ. లక్ష్మారెడ్డి, బి. శ్రీనివాస్, పి. బస్వరాజ్, జి. భరతయ్య, పి. శ్రీనివాస్ గౌడ్, వి. వెంకటేశ్వర్ రెడ్డి,టి. సతీశ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## ప్రగతి ఎన్ క్లేలోని కళామండ పంలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి హాజరైనశివ స్వామీజీ అట్టేపల్లి రామప్రభు



**ప్రజాబాలం ప్రతినిధి నరేష్,ఏప్రిల్ 19** ప్రగతి ఎన్క్లేవ్‌లోని కళామండపంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి సుమారు 2000 మందికి పైగా హిందూ బంధువు లు తరలివచ్చి, హిందూ ధర్మ పరిరక్షణ లో తమ ఐక్యతను చాటారు. ఈ సమ్మేళ నానికి ముఖ్య అతిథులుగా శివ స్వామి జీ, మల్లికార్జున్, రాజేశ్వరి బుద్ధిరాజు, అట్టెపల్లి రామప్రభు విచ్చేశారు. వారితో పాటు అట్టెపల్లి పురుషోత్తం, మోహన్ ముదిరాజ్, కృష్ణ,నాగులు పటేల్,అకుల లక్ష్మణ్,సమ్మెట ప్రసాద్గంగాధర్,ఉదయ్, నరేందర్, శ్రీరాములు, దయాకర్, కామి నేని వాసు,కేశవ రావు, ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు.
వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కళా మండపంకిక్కిరిసిపోయింది,అతిథులు హిందూ సంస్కృతి,సంప్రదాయాల విశిష్టతను మరియు ధర్మ రక్షణ ఆవశ్య కతను వివరించారు,సమ్మేళనం సంద ర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు మరియు పాల్గొన్న వారందరికీ అతి థుల చేతుల మీదుగా ప్రత్యేక బహు మతులను పంపిణీ చేశారు,ఈ కార్య క్రమ విజయంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ సభ్యులు మరియు టీమ్ ఎపీఆర్ (టీం ఏపీర్ ) సభ్యులు కీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణతో, ఎటు వంటి ఆటంకాలు కలగకుండా కార్యక్ర మాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## మర్పల్లి మహాత్మ బసవేశ్వర జయంతి సంబరాలో పాల్గొన్న రామేశ్వర్ రెడ్డి




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లిలో బసవేశ్వర జయంతి సందర్భంగా పెద్దలు కమిటీ సభ్యులు నాయకులు గ్రామ ప్రజల అందరి సమక్షంలో పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పూజా కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత బసవేశ్వరుడి జయంతి సందర్భంగాపూలమాల సమర్పించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి తెలిపారు

## బుల్కాపూర్ నాలా / పాందెన్వాగు వర్షపు నీరు మరియు మురుగు నీటి పారుదల కట్టడ పనులను పరిశీలించిన మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు.














**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ఏప్రిల్ 2026**మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున పంచవటి కాలనీ సమీపంలో బుల్కాపూర్ నాలా / పాందెన్వాగు లపై జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగినది.

వర్షపు నీటికి మరియు మురుగు నీటి పారుదల కొరకు టెండర్ పిలిచి నప్పటికీ ప్రస్తుతం పనులు మాత్రం కేవలం మురుగు నీటిపారుదల కొరకు రెండు వైపులా (ఓపెన్ డ్రైన్) రిటైనింగ్ వాల్ పనులు జరుగు తున్నట్టు గమనించడం జరిగినది. నిజ నిర్ధారణకు జరుగుతున్న పని బాక్స్ డ్రైన్ రూపంలో గానీ లేదా టెండర్ లో నిర్దేశించి నట్టు బహుళ ప్రయోజనం కలిగే విధంగా ఉంటే అటు నిర్వాసితులకు ఇటు వరద నివారణకు ఉపయోగకరంగా ఉండేది. కానీ అందుకు విరుద్ధంగా బహుళ ప్రయోజనాల కొరకు నిర్దేశించిన టెండరు కేవలం మురుగునీటి పారుదల కొరకే పనులు చేపట్టడం కొంత మేర అనుమానాలకు తావిస్తున్నది.

మణికొండ జాగీర్ సర్వే నంబర్ 65 లో ఉన్న 1 ఎకరం 30 గుంటల ప్రభుత్వ భూమి మొదట సమగ్ర మార్కెట్ కోసం కేటాయించబడి నప్పటికీ, ప్రస్తుతం కాంట్రాక్టర్ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కొరకు ఉపయోగించ వలసిన ఈ ప్రభుత్వ స్థలం అంశంపై ఆర్.టీ.ఐ దాఖలు చేసినప్పటికీ ఇప్పటివరకు సమాధానం లేదు.

ఇకపోతే సమగ్ర మార్కెట్ కోసం కేటాయించిన స్థలం ప్రక్కనే పర్యావరణ సూచనలకు వ్యతిరేకంగా నివాస ప్రాంతం మరియు పార్క్ సమీపంలో రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఏర్పరచడం వలన శబ్దం మరియు ధూళి, కాలుష్యాశీ వలన పిల్లల, వయోజనుల ఆరోగ్యం దెబ్బతింటున్నది. ప్రతిరోజూ వందలాది మంది వాకర్లు వినియోగించే వాకింగ్ ట్రాక్‌పై ఇప్పుడు రెడీ మిక్స్ ప్లాంట్ కు సంబంధించిన వాహనాల రాక పోకలతో ఎక్కడ చూసినా కంకర చెల్లా చెదురుగా ఉండటం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఇట్టి పరిస్థితులను నివారించేందుకు వెంటనే రెడీ మిక్స్ ప్లాంట్ ను ఇండ్ల మధ్యనుండి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతిపాదిత ఎస్.టీ.పీ ఎత్తైన ప్రదేశంలో ఉన్న కారణంగా మరియు డ్రైన్ ఛానల్ స్థాయి (గ్రౌండ్ లెవెల్) నిరుపయోగ కరంగా కనిపిస్తోంది. దీనిపై అధికారులు తక్షణమే దృష్టి సారించి ప్రజా ప్రయోజనకర విధానాలను అమలుపరచాలిని కోరడమైనది.

ప్రస్తుతం నాలా వెంట ఉన్న ఇళ్లన్నీ తమ మురుగు నీటిని నాలా లోకే విడుదల చేస్తున్నారు. అయితే ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం తర్వాత ఈ డ్రైన్ అవుట్ లెట్ల పరిస్థితి ఏమవుతుందో స్పష్టత లేదు.

ముఖ్యంగా పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10 లో వరద రూపంలో వచ్చే వర్షపు నీటిని ఏ రకంగా అరికడతారో అర్థం కాని విషయం. ఇట్టి క్లిష్టమైన పనిని అనుభవ రాహిత్యం గల ఎస్ వి కె కన్స్ట్రక్షన్ వారికి 80% నిష్పత్తిలో, సాంకేతిక అనుభవం కలిగిన సుధాకర ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 20% నిష్పత్తిలో జాయింట్ వెంచర్‌కు కింద అప్పగించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అనుభవరాహిత్యం కలవారికి రూ.90 కోట్ల విలువైన పనిని ఏ ప్రతిపాదికన అప్పజెప్పారో సంబంధిత అధికారులు ప్రజలకు తెలియ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ విషయమై సంబంధిత అధికారులకు ప్రమోషన్ లు కట్ట బెట్టారని ఆరోపణలు ఉన్నాయని అందుకే టెండర్ విషయములో అవకతవకల నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ అవసరం ఎంతైనా ఉన్నదని తెలియ పరుస్తూ మరియు పనులు జరిగే స్థలములో వివరాలు తెలిపే బోర్డులను కూడా ఎక్కడా ఏర్పాటు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారు. అందువల్ల పై అంశాలన్నింటిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, ప్రజల ప్రయోజనాలను కాపాడాలని మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, భాను చందర్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, రమణ మూర్తి, నూకల మంజు, దేవి ప్రియ, యాలల కిరణ్, ఆరిఫ్ మొహమ్మద్ తది తరులు డిమాండ్ చేస్తోన్నారు.

## 1826 రోజులుగా అన్నార్తులకు ఆకలి తీరుస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు





**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ -20** వేములవాడ పట్టణంలోని దక్షిణగా కాశీగా పిలవబడే రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు, అన్నార్థులకు ఆకలి తీర్చడానికి మేమున్నాం అని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు దాతల సహకారంతో వివాహ మహోత్సవాలు జరుపుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వనజ, సత్య కృష్ణ ప్రసాద్ శర్మ నీలిమ, దేవరాజు సమత, గోపన్నగారి రాములు శర్మ అనూష, జువ్వాడు వెంకటేశ్వరరావు స్నేహలత, ఇతర దంపతుల సహాయ సహకారాల దాతల సహకారంతో లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, భీమేశ్వర ఆలయం వద్ద అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు

# మితిమీరిన వేగం వద్దు సురక్షిత మైన ప్రయాణం ముద్దు

## తెలంగాణ మంత్రులు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 19 ములుగు**రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి.

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు.

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి.

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

రోడ్డు భద్రత అందరి బాధ్యత.

మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు.

అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.



అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు.

వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాసి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి – గిరివాణి కార్యక్రమం ఏర్పాటు

## ఏటూరునాగారంలో ....జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 19** ఏటూరు నాగారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 20వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని

## ప్రారంభించిన బిజెపి నేత నాగేశ్వర్ గౌడ్




**ప్రజాబలం,ఏప్రిల్ 19 శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రతినిధి నరేష్**గతంలో ఇంత భారీ ఎండలు ఉండేటి కావని నేడు తీవ్రస్థాయిలో మండిపోతు న్న సూర్యుని ఉష్ణోగ్రత 40 డిగ్రీలు మించి పోతుండడం వల్లే భగ్గుమంటున్న సూ ర్యుని తాపానికి విలవిలలాడిపోతున్న బాటసారులు స్థానిక ప్రజల దాహార్తిని తీర్చడానికి రాచమల్ల కుటుంబ సభ్యులు మియా పూర్ లోని సత్య కళ్యాణ అపా ర్ట్మెంట్ (ఆర్ బీ ఆర్) ముందు జాతీయ రహ దారి పక్కన చలివేంద్రాన్ని ప్రారం భించా రు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా మోస్ట్ సీనియర్ నాయ కులు రాచ మల్ల నాగేశ్వరరావు నాగులు పటేల్ అతిథిగా పాల్గొని జాతీయ రహ దారిపై వెళ్లే బాదసారులు ద్విచక్ర వాహ నదా రులను ఆపి వారిని టెస్టుల్ గా తయా రు చేసిన మజ్జిగను అందజేశా రు.ఈ సందర్భంగా నాగేశ్వర్ గౌడ్ మాట్లాడు తూ... మన దేశంలో నాటి నుండి నేటి వరకు వాటి మనిషిని తన వంతుగా సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ధనవంతుడుగా ఉండవలసిన అవసరం లేదని తనకు తోచిన రీతిలో సహకారా లు అందించిన ట్లు ఉంటే అవే మన పాలిట పుణ్యమా ర్గాలుగా కొనసా గుతాయని యని తెలిపారు.ఎండ వేడిమి ఈసారి ఎక్కు వగా ఉండటం వల్ల ద్విచక్ర వాహ నదారులు పాదాచా ర్యులు స్థానిక ప్రజలు దాహం దాహం అంటూ ఎటు పరిగెత్తాలో తోచక అల్లా డిపోతున్నారని వారి పట్ల దయాజాలి గుండె కలిగిన ప్రతి ఒక్కరు నీటి దాహం వేసిన వారి కి చలివేంద్రాల వద్దకు వచ్చి వారి దాహా అని తీర్చుకోవడం జరుగు తుందని వారన్నారు.ఈ కార్యక్ర మంలో రాచమల్ల కుటుంబ సభ్యులతో పాటు పేర్లింగంపల్లి భారతీయ జనతా పార్టీ నాయకు లు ఆకుల లక్ష్మణ్ ముదిరా జ్,ఆ ర్బిఆర్ సంక్షేమ సంఘాల నాయ కులు స్థానిక చోట బడా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## మహాద్భుతంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 19 మేడారం**మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణ లతో కలిసి దర్శించుకున్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం మేడారం హరిత హోటల్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూలంకషంగా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలని, సారలమ్మ పూజారుల




కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన

ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు.

గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని, గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.

ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు.

అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...... మీడియాతో మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు.

స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు.

అనంతరం మండలం లోని

నార్లపూర్ గ్రామంలో

ఆవుల లక్ష్మి – రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,తో కలసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏ పి ఓ వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, మేడారం సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మంత్రులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 19** తాడువాయిఆదివారం సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామంలో

ఆవుల లక్ష్మి – రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను ప్రారంభించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ ఈసం జనార్దన్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 20 ఏటూరు నాగారం** ముళ్ళకట్ట గ్రామ పంచాయితీ పరిధిలో గుర్రంపేట గ్రామం లో గత ఐదు సంవత్సరాల క్రితం గ్రామస్తులకు నీరు అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వారు పెట్టిన ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్ పగిలి నీళ్ళు నిలువ ఉండకపోవడంతో గ్రామస్తులకు నీళ్లు అందక చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ముళ్ల కట్ట సర్పంచ్ గా గెలిచిన ఈసం జనార్ధన్ గ్రామస్తులు పడుతున్న సమస్యలు దృష్టిలో పెట్టుకొని సీతక్క గారి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో ఆర్డబ్ల్యుసి ఏఈ గారితో మాట్లాడి గుర్రంపేట గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించిన ముళ్ళకట్ట లిసర్పంచ్ ఈసం జనార్దన్

# సమానత్వానికి శాశ్వత జ్యోతి -- మహాత్మా బసవేశ్వరుడు

# (20 ఏప్రిల్ 2026 తెలంగాణ ప్రభుత్వ అధికారిక బసవ జయంతి)





12వ శతాబ్దంలో ప్రజాస్వామ్య జ్యోతి ప్రగల్భింపజేసిన మహాత్ముడి కథ ఇది! అపూర్వ ప్రజాస్వామ్యవాది మహాత్మా బసవేశ్వరుడు, సమానత్వ జ్యోతిగా, సామాజిక న్యాయ గర్జనగా చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిన సామాజిక విప్లవకారుడు, విశ్వగురు, మహా మానవతావాది, సంఘ సంస్కర్త. 12వ శతాబ్దంలో కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా గళమెత్తి, స్త్రీ-పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది. భారతదేశ మానవ హక్కుల చరిత్రలో తొలిపేజీని రాసిన గొప్ప మహనీయుడు, మానవ కల్యాణం కోసం స్వతంత్ర సమాలోచనలు చేసిన మొదటి వ్యక్తి, మూఢాచారాలను ధిక్కరించిన ధీరుడు, అనుభవ మంటపం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన మార్గదర్శకుడు. "దేహమే దేవాలయం," "చేసే పనే దైవం" వంటి సందేశాలతో మానవతా విలువలను ప్రపంచానికి ప్రసాదించారు. కుల, మత, లింగ, వర్గ భేదాలతో కూడిన సమాజంలో అసమానతలను సవాలు చేస్తూ, ఆయన రగిలించిన సామాజిక సంస్కరణ జ్యోతి నేటికీ స్ఫూర్తినిస్తోంది.

బసవన్న జీవితం: బాల్యంనుంచి మార్గదర్శకత్వం

1134లో కర్ణాటకలోని బాగవాడి గ్రామంలో శైవ బ్రాహ్మణ కుటుంబంలో మాదిరాజు, మాదాంబిక దంపతులకు జన్మించిన బసవన్న బాల్యంలోనే మూఢాచారాలను ప్రశ్నించాడు. ఎనిమిదో ఏట ఉపనయనం చేయాలన్న తండ్రి మాటను తిరస్కరించి, అక్క నాగాంబిక వద్ద గురుకులంలో వేద శాస్త్రాలు, పురాణాలు, సాహిత్యం, గణితం, సంగీతం వంటి విద్యలలో ప్రావీణ్యం సంపాదించాడు. బిజ్జల చక్రవర్తి కొలువులో చేరి, మేనమామ బలదేవర కుమార్తెను వివాహమాడి, ప్రధానమంత్రి పదవికి ఎదిగాడు. నీతి, నిబద్ధత, సమాజసేవల ద్వారా ధర్మ పరిపాలనను ముందుకు నడిపించాడు.

అనుభవ మంటపం: ప్రథమ ప్రజాస్వామ్య పార్లమెంట్

12వ శతాబ్దంలో బసవన్న స్థాపించిన అనుభవ మంటపం ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి ప్రజాస్వామ్య వేదికగా నిలిచింది. కుల, మత, లింగ, వర్గ భేదాలకు అతీతంగా, స్త్రీలు, దళితులు సమానంగా చర్చల్లో పాల్గొన్నారు. "ప్రతి మనిషి ఒక ఓటు" సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టారు. మహిళలు వేదాలు బోధించి, నిర్ణయ ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు. ఇష్టలింగ ధారణ ద్వారా ఆధ్యాత్మిక సమానత్వాన్ని నెలకొల్పారు. అస్పృశ్యతను సవాలు చేసిన ఈ వేదిక నేటి పార్లమెంట్లకు స్ఫూర్తిగా నిలుస్తుంది. నాడు మహాత్మా బసవేశ్వరుడు ప్రవేశపెట్టిన ఈ అనుభవ మంటపం నేటి మన పార్లమెంట్ వ్యవస్థతో సమానమైంది అందుకే బసవేశ్వరుడి అనుభవమంటపాన్ని మొదటి పార్లమెంటుగా గుర్తించవచ్చు

లింగాయత ధర్మం: సమానత్వ ఆలయం

బసవేశ్వరుడు స్థాపించిన లింగాయత ధర్మం సమానత్వం, న్యాయానికి ప్రతీక. "శ్రమే పూజ, కాయకమే కైలాసం" సిద్ధాంతంతో బాల్య వివాహాలు, సతీసహగమనం, నరబలి, పశుబలి వంటి మూఢాచారాలను నిర్మూలించారు. సమసమాజ స్థాపనకై దేవుడిని భక్తుడి వద్దకు తీసుకురావడానికి ఇష్టలింగమును సృష్టించారు, పరమశివునికి ప్రతిరూపమైన ఇష్ట లింగాన్ని చేతికిచ్చి గుడి సంస్కృతికి కుల వ్యవస్థను అంత మొందించారు, ఆచార పారాయణులు పంచములను గుడిలోనికి రానివ్వనప్పుడు ఆ గుడిలోని లింగాన్ని తెచ్చి వారి ఒడిలోనే ఉంచిన మహనీయుడు, మహాత్మా బసవేశ్వరుడు,, కులాంతర వివాహాలను, దళితుల ఆలయ ప్రవేశాన్ని ప్రోత్సహించారు. "పుట్టుకతో కాదు, కర్మతో గొప్పతనం" అంటూ సమానత్వాన్ని బలపరిచారు. నిరాకార శివుడే సర్వేశ్వరుడని, శివతత్వ ప్రచారంతో లింగాయత ధర్మానికి బీజం వేశారు. జాతి వర్గ భేదం లేకుండా ఆసక్తి కలవారు అందరూ దీక్షా సంస్కారం పొందవచ్చునని చెప్పు నాదే లింగాయ ధర్మం

వచన సాహిత్యం: ప్రజల గుండెల్లో నాటిన తత్వం

బసవేశ్వరుడు 64 లక్షలకు పైగా వచనాలు రాసినప్పటికీ, కొన్ని వేలు మాత్రమే లభ్యమవుతున్నాయి. ఈ వచనాలు నేటి సమాజానికి మార్గదర్శకాలు, "కాయకమే కైలాసం", "జ్ఞానమే గురువు" వంటి వచనాలు కుల వ్యవస్థను ఛేదించి, ప్రేమ, సమానత్వం, న్యాయ విలువలను వ్యాప్తి చేశాయి. ఈ వచనాలు మానవతా మార్గాన్ని చూపాయి, సమాజాన్ని సరిదిద్దాయి, ధర్మం అంటే నిజాయితీ అని బోధించాయి. వచనాలు అన్ని భాషలలో అనువదించి నేటి తరానికి అందించాలి.

జ్ఞానమే గురువు, ఆచారమే లింగం, దేహమే దేవాలయం, స్త్రీ పురుష భేదం లేదు, శ్రమకు మించిన సౌందర్యం లేదు, పనిని మించిన దైవం లేదు, కష్టాన్ని మించిన భక్తి లేదు, భక్తికన్నా సత్ప్రవర్తన ముఖ్యమని, చేసే పనిలో దేవుడిని చూసే కొత్త మార్గాన్ని చూపించి కాయకమే కైలాసం అనే కొత్త వరవడికి నాంది పలికారు మహాత్మా బసవేశ్వరుడు.

ఈ వచనాలు కేవలం ఆధ్యాత్మిక సందేశాలు మాత్రమే కాకుండా, సామాజిక విప్లవానికి దారితీసిన ఆలోచనలుగా నిలిచాయి. "పుట్టుకతో కాదు, కర్మతోనే గొప్పతనం" అనే బసవన్న వాక్యం నేటికీ సమాజానికి మార్గదర్శకం.

నేటి సమాజంలో బసవన్న ప్రాసంగికత

కుల, మత, లింగ వివక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో బసవన్న సందేశం అత్యంత ప్రాసంగికంగా నిలుస్తోంది. మహిళల రాజకీయ సాధికారతపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో, మహిళలకు శాసనసభలు మరియు పార్లమెంట్లో రిజర్వేషన్ కల్పించడం ఒక ముఖ్యమైన ముందడుగు. అయితే, ఈ భావజాలానికి విత్తనం 12వ శతాబ్దంలోనే బసవన్న స్థాపించిన అనుభవ మంటపంలో కనిపిస్తుంది. ఆ వేదికలో మహిళలు కేవలం పాల్గొనడమే కాకుండా, సమాన హక్కులతో చర్చలు నడిపించి, నిర్ణయ ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదు, సమాజంలో సమానత్వం సాధించే దిశగా కొనసాగుతున్న చారిత్రక ప్రయాణంగా చూడాలి. నేటి యువతలో నైపుణ్యం, శ్రమ గౌరవం, స్వయం ఉపాధి భావన పెంపొందించడంలో "కాయకమే కైలాసం" సిద్ధాంతం అత్యంత ప్రేరణాత్మకం. "ప్రతి మనిషిలో దైవత్వాన్ని గుర్తించండి" అన్న ఉపదేశం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది. బసవన్న చూపిన సమానత్వ దృక్పథమే నేటి మహిళా సాధికారతకు బలమైన పునాది.

తెలంగాణలో బసవన్న వారసత్వం

మహాత్మా బసవేశ్వరుని అనుయాయులైన వీరశైవ లింగాయతుల ఆర్థిక సామాజిక వెనకబాటుతనాన్ని గుర్తించిన ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం వీరశైవ లింగాయతుల సర్వతోముఖ అభివృద్ధి కోసం వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు, గతంలో వీరశైవ లింగాయతులను బీసీ జాబితాలో చేర్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది ప్రభుత్వం వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి లింగాయత్ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లయితే యువత ఖాళీగా ఉండకుండా ఏదో ఒక నైపుణ్యంలో నిష్ణాతులై తమ జీవితాల్లో స్థిరపడతారు. సమాజంలో యువత ఖాళీగా ఉండకుండా ఏదైనా పని చేసి, వారి జీవితాల్లో స్థిరపడినప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుంది. సకల సమాజ అభివృద్ధి అనేది దేశాభివృద్ధికి పునాది. సమాజంతో పాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసినప్పుడు, వారు ఆర్థికంగా అభివృద్ధి చెంది, భవిష్యత్తులో సంక్షేమ పథకాలు ఆశించకుండా, స్వయంపూర్తి సాధించగలుగుతారు.

సమసమాజ నిర్మాణ సంకల్పం

30 ఏప్రిల్ 2025 బసవ జయంతి సందర్భంగా, కుల-మత రహిత సమసమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేద్దాం. బసవన్న దివ్య వచనాలు, సామాజిక సంక్షోభాలను అధిగమించిన పోరాటం, ఆయన సందేశం యొక్క అనన్య ప్రాస్తుత్యాన్ని స్మరిస్తూ, ప్రతి హృదయంలో మానవతా దీపాన్ని, ప్రతి మనిషిలో సమానత్వ జ్యోతిని వెలిగిద్దాం, ప్రతి మనిషిలో దైవత్వాన్ని చూస్తూ సమసమాజాన్ని నిర్మిద్దాం!" నిజమైన ప్రజాస్వామ్యం కోసం బసవన్న మార్గమే దిక్సూచి. నేటి యుగానికి అత్యవసరమైన సమానత్వ జ్యోతి... మనందరిలో వెలుగాలి.

సమానత్వం, శ్రమ గౌరవం, మానవతా విలువలతో కూడిన సమాజ నిర్మాణమే బసవన్నకు నిజమైన నివాళి. ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి దిక్సూచి. ప్రతి మనిషిలో దైవత్వాన్ని గుర్తించి, సమసమాజ నిర్మాణానికి కృషి చేద్దాం.

జ్ఞానమే గురువు, ఆచారమే లింగం, దేహమే దేవాలయం, స్త్రీ, పురుష భేదం లేదు, శ్రమకు మించిన సౌందర్యం లేదు, పనిని మించిన దైవం లేదు, కష్టాన్ని మించిన భక్తి లేదు, భక్తి కన్నా సత్ప్రవర్తన ముఖ్యమని, చేసే పనిలో దేవుడిని చూసే మార్గాన్ని చూపించి ,ఖాయమే కైలాసం అనే కొత్త ఒరవడికి నాంది పలికారు మహాత్మ బసవేశ్వరుడు.

జై బసవేశ్వర! జై సమానత్వం!

రచయిత:
డాక్టర్ బర్మని మల్లిఖార్జున్
రాష్ట్ర ఉపాధ్యక్షులు
వీరశైవ లింగాయత లింగ బలిజ సమన్వయ సమితి, తెలంగాణ

## తెలంగాణలో 20 నుండి 26,04,2026 వరకు సంక్షేమ వారోత్సవాలో వార్డెన్ తుల్జారాం గౌడ్





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 20 4 2026 నుండి 26 4 2026 వరకు సంక్షేమ వారోత్సవాలు ఆరు రోజులు నిరంతరంగా ఉంటాయని సంక్షేమ అధికారి తుల్జారాం గౌడ్ తెలిపారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం పథకాలపై అవగాహన మౌలిక వసతులు సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించబడుతుంది అని తెలిపారు మొదటి రోజు సంక్షేమ గృహంలో పారిశుద్ధ్యం నిర్వహణ తనిఖీలు వాష్రూమ్స్ తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు రెండవ రోజు క్విజు వ్యాసరచన వీధి నాటకాలు చేయడం జరుగుతుందని తెలిపారు మూడవరోజు మరమ్మతుల గుర్తింపు నాలుగవ రోజు సంక్షేమ విద్యాలయాల్లో టీచర్స్ తో తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ కార్యక్రమం ఉంటుందని తెలిపారు 5వ రోజు సంక్షేమ శాఖ వసతి గృహంలో నైపుణ్యాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు ఆరవ రోజు విద్యాలయాల్లో సమ్మర్ క్యాంపు క్రీడాలు సంగీతము సాంస్కృతి సాహితి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఏడవ రోజు విద్యార్థులతో బడిబాట ఖాళీల గుర్తింపు కార్యచరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించాలి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయశీమని సంక్షేమ అధికారి వార్డెన్ తుల్జారాశీ గౌడ్ తెలిపారు మొదటి రోజు పట్లూరు వసతి గృహంలో పట్లూర్ ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు హాస్పిటల్ సిబ్బంది మొదటి రోజు కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పారిశుద్ధ్యం గురించి నిర్వహణ తనిఖీ నిర్వహించి తదుపరిగా సమావేశము ఏర్పాటు చేసి సమావేశంలో చర్చించడం జరిగిందని వార్డెన్ తులజ రామ్ గౌడ్ తెలిపారు అదేవిధంగా సిరిపురం సంక్షేమ వసతి గృహంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా సిరిపురం వెటర్నరీ డాక్టర్ తో సిబ్బందితో కలిసి సమావేశమై సంక్షేమ గృహాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలు మంచి ఉత్తీర్ణత సాధించి ఏ గ్రేడ్ లో వచ్చినటువంటి విద్యార్థులకు ప్రభుత్వం నుండి పై చదువులు చదువుకోడానికి 25 లక్షల వరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని విద్యార్థులు చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత మైన పై చదువులు చదివి వసతి గృహా నిర్వాహకులు వార్డెన్ తులసరాం గౌడ్ కి తల్లితండ్రులకి మన పాఠశాలకి మన మండలానికి మన జిల్లాకి స్టేట్ లోనే మంచి విజయసంకేతాలు విద్యా ద్వారా నే సాధ్యమని పట్టుదల ఉంటే సాధించనిది ఏమీ లేదు అని విద్యార్థులలో ఒక కృషి ఒక లక్ష్యం ఒక పట్టుదల ఉండాలని వసతి గృహ అధికారి వార్డెన్ తుల్జారం గౌడ్ తెలిపారు

## ప్రణామ్ డే కేర్ సెంటలోని వయోవృద్ధులకు హెల్త్ క్యాంప్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 20 ములుగు** ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత సూచనల తో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రణామ్ డే కేర్ సెంటర్ నందు వయోవృద్ధులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది.

ప్రత్యేక వైద్య బృందం రాయినిగూడెం పిహెచ్సి డాక్టర్ నందకిషోర్, డాక్టర్ దీపిక డే కేర్ సెంటర్ లోని వయోవృద్ధులకు హెల్త్ చెకప్ నిర్వహించారు.

ఈ క్యాంపులో వయోవృద్ధులకు బిపి షుగర్ టెస్టులు చేసి థైరాయిడ్ అన్ని రకాల టెస్టుల కోసం బ్లడ్ శాంపిల్ తీసుకోవడం జరిగినది. అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగినది .

ఈ క్యాంపులో సుమారు 35 మంది వయోవృద్ధులు హెల్త్ చెకప్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సహాయకులు నాగేంద్ర, ప్రాణమ్ డేకేర్ సెంటర్ సూపరిండెంట్ చంచు రమేష్, రాయినిగూడెం పి హెచ్ సి ల్యాబ్ టెక్నీషియల్స్ నర్సులు డే కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన సీఎం రేవంత్



భూపాలపల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీని మంత్రుల బృందంతో కలిసి స్వయంగా పరిశీలించారు. కుంగిపోయిన 7వ నంబర్ పిల్లర్తో పాటు పగుళ్లు ఇచ్చిన ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన సీఎం, తాజా పరిస్థితులపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి.. ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులపై చర్చించారు. ఆ తరువాత కాటారం మండలం నస్తూర్పల్లి వేదికగా రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేసారు సీఎం. వర్షాకాలం రాకముందే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com